


# శివసూర్య

SHIVA SURYA TELUGU DAILY

RNI APTEL : 2023/88704

తెలుగు దిన పత్రిక





శివసూర్య
విలేకర్లు కావలెను
కర్నూలు జిల్లా, నంద్యాల జిల్లాల నుండి విడుదలవుతున్న సంచలన సమాచార దినపత్రిక శివసూర్య తెలుగు దినపత్రికలో పని చేయుటకు అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, ఆర్సీ ఇంచార్జ్‌లు & మండల విలేకర్లు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి.
ఎడిటర్ : బి. శివరాముడు
9494741301, 9346185399.



కర్నూలు సంపుటి : 03, సంచిక : 364 ఛీఫ్ ఎడిటర్.. పేజిలు : 08, వెల రూ. 2రూ/ బుధవారం - 09 - సెప్టెంబర్ - 2026

Published From Kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad




## నా వడోదరా అద్భుతం.. ప్రధాని మోదీ భావోద్వేగం

- వడోదరా ప్రజలు చేపట్టిన స్వచ్ఛతా కార్యక్రమంపై ప్రధాని ప్రశంసలు
- స్వచ్ఛతను పండగల స్ఫూర్తితో కొనసాగించాలని ప్రజలకు పిలుపు
- వడోదరాను మళ్లీ అపరిశుభ్రం కానివ్వబోమని సంకల్పం తీసుకోవాలన్న మోదీ
- పర్యటనలో భాగంగా రూ.35,000 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులకు శ్రీకారం
- మోదీ కార్యక్రమానికి బుక్‌మైషో ద్వారా రిజిస్ట్రేషన్లు.. గంటలోనే సీట్లు ఫుల్

## వాట్సప్ గవర్నెన్స్, డిజిటల్ సేవలు..

# పాలనలో బెస్ట్ ప్రాక్టీసెస్ పాటించాలి

### ఉచిత ఇసుక విధానాన్ని పక్కాగా అమలు చేయాలని సీఎం ఆదేశం

- ★ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం
- ★ఎమ్మార్పీ కంటే ఎక్కువకు మద్యం అమ్మితే కఠిన చర్యలని హెచ్చరిక
- ★ఫేక్ ప్రచారాన్ని వాస్తవాలతో సమర్థంగా తిప్పికొట్టాలని నేతలకు సూచన
- ★175 నియోజకవర్గాల్లో రూ.20,400 కోట్ల విలువైన పనులకు ఆమోదం
- ★టెక్నాలజీ సాయంతో ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి



అమరావతి: ప్రభుత్వ, పరిపాలన సేవలను ప్రజలకు మరింత సమర్థంగా అందించడంపై దృష్టి సారించాలని టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ ఎమ్మెల్యేలు, మిగతా 2 లో

### మహిళల ముందు హరీశ్ రావు

## బట్టలు విప్పుతారా?: సీతక్క ఫైర్



- దళిత వర్గానికి చెందిన స్పీకర్‌కు గౌరవం ఇవ్వడం లేదన్న సీతక్క
- సబితను తోసింది ఎవరో విజువల్స్ చూస్తే తెలుస్తుందన్న మంత్రి
- మహిళా పోలీసు అధికారులపై బీఆర్ఎస్ నేతలు దుర్భాషలాడిన దృశ్యాలు రికార్డయ్యాయని వెల్లడి

## ఇరాన్‌తో యుద్ధంలో గెలిస్తే గ్యాలన్ పెట్రోల్ 2 డాలర్లకే: డొనాల్డ్ ట్రంప్



- ఇరాన్‌తో యుద్ధంలో అమెరికా గెలిస్తే చమురు ధరలు పడిపోతాయన్న ట్రంప్
- గ్యాలన్ పెట్రోల్ ధర 2 డాలర్ల కంటే తక్కువకు వస్తుందని జోస్యం
- ట్రూత్ సోషల్ వేదికగా తన అభిప్రాయాన్ని వెల్లడించిన అధ్యక్షుడు
- ఇరాన్ ఇంధన వనరులపై దాడి చేస్తే చూస్తూ ఊరుకోబోమని ఇరాన్ హెచ్చరిక



## నా కొడుకుని చూసి చాలా గర్విస్తున్నా: సీఎం విజయ్ తండ్రి చంద్రశేఖర్

- మహిళల గౌరవంపై విజయ్ తీసుకున్న నిర్ణయాలు సంతోషాన్ని ఇచ్చాయన్న చంద్రశేఖర్
- ప్రత్యర్థి పార్టీల చవకబారు ఆరోపణలను ప్రజలు నమ్మరని వ్యాఖ్య
- ప్రతిపక్షాల విమర్శలను విజయ్ తిప్పికొట్టిన తీరు సంతోషాన్ని ఇచ్చిందని వెల్లడి

## 'కేసీఆర్‌ను చంపే కుట్ర జరుగుతోంది'..

### కాంగ్రెస్ చేపట్టిన ఎర్రవల్లి ఫాంహౌస్ ముట్టడి కార్యక్రమంపై కేటీఆర్ ధ్వజం

- కాంగ్రెస్ శ్రేణులు అరాచకానికి పాల్పడ్డాయని విమర్శ
- ప్రభుత్వంపై డైవర్షన్ రాజకీయాల ఆరోపణ
- అసెంబ్లీలో ప్రజా సమస్యలపై చర్చించాలని డిమాండ్
- దళిత, గిరిజన హామీలు అమలు చేయాలని డిమాండ్



హైదరాబాద్: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కాంగ్రెస్ శ్రేణులు కుట్రపూరితంగా హత్యాయత్నం చేశాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. ఎర్రవల్లి ఫాంహౌస్ ముట్టడి పేరుతో కాంగ్రెస్ శ్రేణులు అరాచకానికి పాల్పడ్డాయని మండిపడ్డారు. ఫాంహౌస్‌కు వెళుతున్న మిగతా 2 లో



## వచ్చే ఏడాదే బుల్లెట్ రైలు పరుగులు..

### రైల్వే మంత్రి కీలక ప్రకటన

- వచ్చే ఏడాది మే, జూన్‌లో బుల్లెట్ రైలు ట్రయల్స్
- 2 నుంచి 4 నెలల తర్వాత అధికారికంగా ప్రారంభం
- తొలి బాడీ ఫ్రేమ్ ఇప్పటికే సిద్ధమైందన్న అశ్విని వైష్ణవ్
- సూరత్-వాపి మార్గం డిసెంబరులో పూర్తయ్యే అవకాశం
- గంటన్నరలో ముంబై నుంచి వడోదరకు

### నన్నేమైనా అంటే నిజాలు బయటకు వస్తాయి: విజయసాయిరెడ్డి



- దసరా మరుసటి రోజే కొత్త పార్టీ ప్రకటిస్తానన్న మాజీ ఎంపీ
- టీడీపీ, వైసీపీ కుటుంబ పార్టీలంటూ విజయసాయిరెడ్డి విమర్శ
- నమ్మకద్రోహి అంటే నిజాలు బయటపెడతానంటూ వైసీపీకి హెచ్చరిక
- బొత్స, సత్యకుమార్ ఆరోపణలను తిప్పికొట్టిన సాయిరెడ్డి

## తాతా మధు వ్యాఖ్యలపై కేసీఆర్ క్షమాపణ చెప్పి

# ఆయనతో రాజీనామా చేయించాలి

### శాసనసభకు, స్పీకర్ స్థానానికి, రాష్ట్ర ప్రజలకు అవమానం

- ఎమ్మెల్సీ తాతా మధుతో కేసీఆర్ రాజీనామా చేయించి, క్షమాపణ చెప్పాలి
- అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్
- ఎమ్మెల్సీ వ్యాఖ్యలను ఖండించిన మంత్రులు, ఎమ్మెల్యేలు, భాజపా, మజ్లిస్, సీపీఐ సభ్యులు
- మండలి నుంచి ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్‌రెడ్డిలు సస్పెన్షన్



హైదరాబాద్: రెండో రోజు తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు రేపటికి వాయిదా పడ్డాయి. (మంగళవారం, సెప్టెంబర్ 8వ తేదీ) సభ ప్రారంభం కాగానే బీఆర్ఎస్ సభ్యుల నినాదాలతో హోరెత్తించారు. ఈ క్రమంలోనే ప్రతిపక్ష బీఆర్ఎస్- ప్రభుత్వ సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. ప్రధానంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ అంశంపై సభ హోరెత్తిపోయింది. దీనిలో భాగంగా స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్‌రెడ్డిలపై చర్యలకు సభలో తీర్మానం పెట్టారు. మిగతా 2 లో

## ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాన్ని

# సోషల్ మీడియాలో తిప్పికొట్టాలి

### సోషల్ మీడియాను ఎంతమంది యాక్టివ్ గా వాడుతున్నారు?

- సోషల్ మీడియా వినియోగంపై టీడీపీ నేతలకు నారా లోకేశ్ దిశానిర్దేశం
- ప్రభుత్వ అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచన
- ప్రధాని మోదీని, తనను ఉదాహరణగా చూపుతూ నేతలకు దిశానిర్దేశం
- అమరావతి అభివృద్ధిని విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశం



అమరావతి : తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరుగుతున్న లీడర్‌షిప్ కాంక్లేవ్‌లో రెండో రోజు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ నేతలను ఉద్దేశించి కీలక ప్రసంగం చేశారు. 'పొలిటికల్ కమ్యూనికేషన్ మిగతా 2 లో



## ఇండోనేషియాలో బద్దలైన అగ్నిపర్వతం..

- ఇండోనేషియాలో అనక్ క్రాకటోవా అగ్నిపర్వతం బద్దలైన వైనం
- దట్టమైన బూడిద కారణంగా 8 విమానాశ్రయాలు మూసివేత, 2300 ఫ్లైట్లు రద్దు
- విమానాశ్రయాల్లో చిక్కుకున్న సుమారు 2.70 లక్షల మంది ప్రయాణికులు
- సునామీ ప్రమాదం లేదన్న అధికారులు, లెవెల్-3 హెచ్చరికలు జారీ

### ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాన్ని
## సోషల్ మీడియాలో తిప్పికొట్టాలి

అమరావతి : తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరుగుతున్న లీడర్‌షిప్ కాంక్లేవ్‌లో రెండో రోజు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ నేతలను ఉద్దేశించి కీలక ప్రసంగం చేశారు. 'పొలిటికల్ కమ్యూనికేషన్ అండ్ పబ్లిక్ ఓరియంటేషన్' అనే అంశంపై మాట్లాడుతూ, ఆయన నేరుగా సభికులను "మీలో ఎంతమంది సోషల్ మీడియాను చురుకుగా వినియోగిస్తున్నారు?" అని ప్రశ్నించారు. ఈ ప్రశ్నతోనే సాంకేతికతను రాజకీయ ప్రచారానికి వాడుకోవాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కిచెప్పారు. "సోషల్ మీడియానే కదా అని తేలిగ్గా తీసుకోవద్దు. దీనిపై చాలా సీరియస్‌గా ఉండాలి" అని లోకేశ్ నేతలకు స్పష్టం చేశారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు ఎప్పటికప్పుడు చేరవేయాలని ఆయన సూచించారు. చిన్న స్థాయి నాయకులైన ఏఎంసీ, కార్పొరేషన్ ఛైర్మన్లు కూడా తాము చేస్తున్న పనులను సోషల్ మీడియా ద్వారా ప్రజలకు వివరిస్తున్నారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీని ఆయన ఉదాహరణగా చూపారు. ప్రధాని మోదీ సైతం తన సందేశాలను సెల్ఫీ వీడియోల ద్వారా ప్రజలకు చేరవేస్తున్నారని లోకేశ్ పేర్కొన్నారు. తాను కూడా సుజ్లాన్ విండ్ ప్రాజెక్టు శంకుస్థాపన, డీఎస్సీపై జరుగుతున్న దుష్ప్రచారం వంటి అంశాలపై సెల్ఫీ వీడియోలు తీసి వాస్తవాలను ప్రజల ముందు ఉంచానని తెలిపారు. విషయం చిన్నదైనా, పెద్దదైనా ప్రజలకు నిజాలు తెలియజేయాల్సిన బాధ్యత నేతలపై ఉందని అన్నారు. ప్రతిపక్షాల తీరుపై లోకేశ్ తీవ్రంగా స్పందించారు. ప్రతిపక్షం పని కేవలం ప్రభుత్వంపై బురదజల్లడమేనని, వారి దుష్ప్రచారాన్ని సోషల్ మీడియా వేదికగా ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. వైసీపీ నేతలు, కార్యకర్తలు తమ నాయకుడు 'జగన్ మావిగన్' అంటే గుడ్డిగా సమర్థిస్తున్నారని, కానీ టీడీపీ అలా కాకుండా వాస్తవాలతో ప్రజల్లోకి వెళ్లాలని చెప్పారు. అమరావతిని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని, ఈ విషయాన్ని ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లాలని ఆయన దిశానిర్దేశం చేశారు.

### వచ్చే ఏడాదే బుల్లెట్ రైలు పరుగులు..
## రైల్వే మంత్రి కీలక ప్రకటన

ఢిల్లీ: భారత్ సొంతంగా అభివృద్ధి చేస్తున్న తొలి బుల్లెట్ రైలు త్వరలో పట్టాలెక్కనుంది. వచ్చే ఏడాది మే లేదా జూన్‌లో ఈ రైలు ట్రయల్ రన్స్ ప్రారంభమవుతాయని కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. పరీక్షలు పూర్తైన రెండు నుంచి నాలుగు నెలల్లో వాణిజ్య సేవలు ప్రారంభించే అవకాశం ఉందన్నారు. వడోదరలో నిర్వహించిన 'నమో ఫర్ వికసిత్ భారత్' కార్యక్రమంలో మంత్రి ఈ వివరాలు వెల్లడించారు. దేశీయంగా తయారవుతున్న హైస్పీడ్ రైలు తొలి బాడీ ఫ్రేమ్ ఇటీవలే పూర్తయిందని చెప్పారు. ప్రస్తుతం దానిపై స్వీజ్ టెస్టింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. "వచ్చే ఏడాది మే లేదా జూన్ నాటికి మన సొంత బుల్లెట్ రైలు ట్రయల్స్ కోసం పట్టాలపైకి వస్తుంది. రెండు నుంచి నాలుగు నెలల పరీక్షల తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ రైలును ప్రారంభిస్తారు" అని వైష్ణవ్ చెప్పారు. ముంబై-అహ్మదాబాద్ బుల్లెట్ రైలు కారిడార్ పనులు వేగంగా సాగుతున్నాయని తెలిపారు. సూరత్-వాపి మార్గం ఈ ఏడాది డిసెంబరు నాటికి పూర్తయ్యే అవకాశం ఉందన్నారు. ఈ రైలు అందుబాటులోకి వస్తే వడోదర నుంచి ముంబైకి ప్రయాణ సమయం కేవలం గంటన్నర మాత్రమే ఉంటుందని చెప్పారు. ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా దేశీయ బుల్లెట్ రైలు ప్రాజెక్టును అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రైల్వే రంగంలో ఆపరేటింగ్, రిజర్వేషన్ వ్యవస్థలతో పాటు నిర్మాణ విధానాలను ఆధునికీకరిస్తున్నామని చెప్పారు. దేశవ్యాప్తంగా 280 రైల్వే స్టేషన్లను పునరాభివృద్ధి చేసినట్లు వైష్ణవ్ తెలిపారు. కొత్తగా 36 వేల కిలోమీటర్ల రైల్వే ట్రాక్‌లు వేశామని చెప్పారు. వందే భారత్ సాంకేతికతతో కార్గో రైళ్లను కూడా అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. చినాబ్ వంతెన, మిజోరాంను జాతీయ రైల్వే నెట్‌వర్క్‌తో అనుసంధానించే ప్రాజెక్టు వంటి దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తయ్యాయని తెలిపారు. కొవిడ్ సవాళ్లు ఉన్నప్పటికీ రైల్వే మౌలిక వసతుల అభివృద్ధి వేగం పెరిగిందన్నారు.

### 'కేసీఆర్‌ను చంపే కుట్ర జరుగుతోంది'..
## కేటీఆర్ సంచలన ఆరోపణలు

హైదరాబాద్: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కాంగ్రెస్ శ్రేణులు కుట్రపూరితంగా హత్యాయత్నం చేశాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. ఎర్రవల్లి ఫాంహౌస్ ముట్టడి పేరుతో కాంగ్రెస్ శ్రేణులు అరాచకానికి పాల్పడ్డాయని మండిపడ్డారు. ఫాంహౌస్‌కు వెళుతున్న తమను అరెస్ట్ చేసి బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించిన సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ నివాస ప్రాంగణం వరకు కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు ఎలా అనుమతించారని కేటీఆర్ ప్రశ్నించారు. తమ సొంత ఇంటికి తాము వెళుతుంటే పోలీసులు ఎందుకు అడ్డుకుంటున్నారో డీజీపీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ శ్రేణుల దాడులను పట్టించుకోకుండా బీఆర్ఎస్ నేతలను మాత్రమే పోలీసులు లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని కేటీఆర్ విమర్శించారు. ప్రజల దృష్టిని ప్రభుత్వ వైఫల్యాల నుంచి మళ్లించేందుకే డైవర్షన్ రాజకీయాలకు తెరలేపారని అన్నారు. "డైవర్షన్, డిస్ట్రక్షన్, డిస్ట్రాక్షన్ తప్ప రేవంత్‌రెడ్డికి మరో విద్య తెలియదు" అని వ్యాఖ్యానించారు. అసెంబ్లీ సమావేశాల సమయాన్ని ప్రజా సమస్యలపై ఉపయోగించాలని కేటీఆర్ సూచించారు. కేసీఆర్, బీఆర్ఎస్ నేతలను విమర్శించేందుకు సభను ఉపయోగించుకోవడం సరికాదన్నారు. ఇందుకోసం ఒక రోజు కేటాయించి.. మిగిలిన రోజుల్లో ప్రజా సమస్యలపై చర్చించాలని డిమాండ్ చేశారు. దళితులపై ప్రభుత్వానికి నిజమైన ప్రేమ ఉంటే దళిత, గిరిజన డిక్లరేషన్ హామీలను వెంటనే అమలు చేయాలని కేటీఆర్ కోరారు. దళితబంధు కింద ఒక్కొక్కరికి రూ.12 లక్షలు ఇస్తామని చెప్పి.. కనీసం రూ.12 పైసలు కూడా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ నిర్ణేతలని.. సరైన సమయం వచ్చినప్పుడు ఈ ప్రభుత్వానికి ప్రజలే సమాధానం చెబుతారని కేటీఆర్ అన్నారు.

## నా వడోదరా అద్భుతం.. ప్రధాని మోదీ భావోద్వేగం

ఢిల్లీ: గుజరాత్‌లోని వడోదరా నగరవాసులపై ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. తన పర్యటనకు స్వాగతంగా ప్రజలందరూ ఏకమై నగరాన్ని శుభ్రం చేయడానికి చేపట్టిన 'స్వచ్ఛతతో స్వాగతం' కార్యక్రమాన్ని చూసి తన హృదయం గర్వంతో ఉప్పొంగిపోయిందని ఆయన అన్నారు. నేడు మహారాజా సయాజీరావ్ యూనివర్సిటీలో జరిగిన 'నమో 4 వికసిత్ భారత్' కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. "నిన్న నేను ఒక వీడియో చూశాను. నా వడోదరాను చూసి నా ఛాతీ గర్వంతో ఉప్పొంగిపోయింది. అద్భుతం!" అంటూ నగర ప్రజల భాగస్వామ్యాన్ని కొనియాడారు. తన పర్యటనకు ముందు నగరం మొత్తం ఒక ప్రజా ఉద్యమంలా మారి శుభ్రత కార్యక్రమాలు చేపట్టడంపై ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం వడోదరాలోని ప్రతి కుటుంబంలో స్వచ్ఛతపై సరికొత్త వాతావరణాన్ని సృష్టించిందని పేర్కొన్నారు. ఈ స్వచ్ఛతా స్ఫూర్తిని రాబోయే పండుగలైన గణేశ్ చతుర్థి, నవరాత్రి, దీపావళి వరకు కొనసాగించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. "ఈసారి గణపతి వచ్చినప్పుడు, ఆయన ఆశీస్సులన్నీ వడోదరాపైనే కురుస్తాయని నేను భావిస్తున్నాను" అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ పరిశుభ్రతా కార్యక్రమాన్ని కేవలం తాత్కాలికంగా కాకుండా, శాశ్వత పౌర నిబద్ధతగా మార్చుకోవాలని సూచించారు. "ఇప్పుడు మనం ఒక సంకల్పం తీసుకుందాం. వడోదరాను మళ్లీ అపరిశుభ్రంగా మారకుండా చూసుకుందాం" అని గుజరాతీలో ప్రజలను కోరారు. ప్రధాని మోదీ తన పర్యటనలో భాగంగా రూ.35,000 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఇందులో వెస్టర్న్ డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ (డబ్ల్యూడీఎఫ్‌సీ), కొత్త రైల్వే సేవలు, జాతీయ రహదారుల ప్రాజెక్టులు, గృహ నిర్మాణం, నీటి సరఫరా వంటివి ఉన్నాయి. వడోదరా మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ స్వచ్ఛతా కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు, పౌరులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యాసంస్థలు, ఎన్జీవోలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమంలో భాగంగా 20 లక్షల మొక్కలను పంపిణీ చేసినట్లు తెలిపారు. కాగా, మోదీ కార్యక్రమానికి 'బుక్‌మైషో' ద్వారా ఉచిత రిజిస్ట్రేషన్లు నిర్వహించగా, గంటలోనే అందుబాటులో ఉన్న సీట్లన్నీ నిండిపోవడం, మరో 42,000 మందికి పైగా వెయిటింగ్ లిస్ట్‌లో ఉండటం విశేషం.

## ఇండోనేషియాలో బద్దలైన అగ్నిపర్వతం..



ఢిల్లీ: ఇండోనేషియాలోని సుప్రసిద్ధ అనక్ క్రాకటోవా అగ్నిపర్వతం బద్దలవడం తెలిసిందే. సుమారు 25 గంటల పాటు నిరంతరాయంగా లావా, బూడిద వెదజల్లడంతో ఆ ప్రాంతంలో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి. ఈ విస్ఫోటనం కారణంగా ఆకాశమంతా దట్టమైన బూడిద మేఘాలు అలుముకోవడంతో రవాణా వ్యవస్థ, ముఖ్యంగా విమాన సర్వీసులు పూర్తిగా స్తంభించిపోయాయి. ఈ అగ్నిపర్వతం 24 గంటల పాటు ఏకధాటిగా లావాను వెలిగక్కింది. ఈ విస్ఫోటానికి సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆకాశంలో దట్టమైన బూడిద వ్యాపించడంతో ముందుజాగ్రత్త చర్యగా జకార్తాలోని సోకర్నో-హట్టా, హలిమ్ పెర్దనకుసుమ అంతర్జాతీయ విమానాశ్రయాలతో సహా మొత్తం 8 ఎయిర్‌పోర్టులను తాత్కాలికంగా మూసివేశారు. ఈ నిర్ణయంతో సుమారు 2,300 విమాన సర్వీసులు రద్దు లేదా దారి మళ్లించారు. దీనివల్ల దాదాపు 2.70 లక్షల మంది ప్రయాణికులు విమానాశ్రయాల్లోనే చిక్కుకుపోయారు. ఇండోనేషియా జియోలాజికల్ ఏజెన్సీ లెవెల్-3 (హై అలర్ట్) హెచ్చరికను జారీ చేసింది. స్థానికంగా పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. రాబోయే రోజుల్లో మరిన్ని విస్ఫోటనాలు సంభవించే అవకాశం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. అయితే, ఈ విస్ఫోటనం వల్ల సునామీ ప్రమాదం ఏమీ లేదని అధికారులు స్పష్టం చేయడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. 2018లో ఇదే అగ్నిపర్వతం బద్దలైనప్పుడు సంభవించిన సునామీ కారణంగా సుమారు 430 మంది మరణించిన విషయం తెలిసిందే. ప్రస్తుతానికి బూడిద, విష వాయువులు, వేడి రాళ్ల ముప్పు మాత్రమే ఉందని తెలిపారు. పరిస్థితి వేగంగా మారుతున్నందున విమానాశ్రయాల పునఃప్రారంభంపై ఇప్పుడే స్పష్టత ఇవ్వలేమని రవాణా శాఖ మంత్రి దుదీ పుర్వగంధీ పేర్కొన్నారు. ప్రయాణికులు ఎప్పటికప్పుడు తమ విమానయాన సంస్థలను సంప్రదించాలని సూచించారు. పసిఫిక్ 'రింగ్ ఆఫ్ ఫైర్' ప్రాంతంలో ఉండటంతో ఇండోనేషియాలో తరచూ ఇలాంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తుంటాయి.

## వాట్సప్ గవర్నెన్స్, డిజిటల్ సేవలు.. పాలనలో బెస్ట్ ప్రాక్టీసెస్ పాటించాలి

అమరావతి: ప్రభుత్వ, పరిపాలన సేవలను ప్రజలకు మరింత సమర్థంగా అందించడంపై దృష్టి సారించాలని టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ ఎమ్మెల్యేలు, నేతలకు పిలుపునిచ్చారు. రెండోరోజు లీడర్‌షిప్ కాన్క్లేవ్‌లో ప్రసంగించిన ఆయన, కొన్ని నియోజకవర్గాలు పౌర సేవల్లో మంచి ఫలితాలు సాధిస్తున్నాయని, అన్ని నియోజకవర్గాలు ఆ ఉత్తమ పద్ధతులను (బెస్ట్ ప్రాక్టీసెస్) అమలు చేయాలని దిశానిర్దేశం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఉచిత ఇసుక విధానాన్ని పక్కాగా అమలు చేస్తున్నామని, దీనివల్ల ఏటా రూ.1000 కోట్ల ఆదాయం వదులుకుంటున్నామని చంద్రబాబు గుర్తుచేశారు. ఎక్కడైనా ఇసుక అక్రమంగా ఇతర రాష్ట్రాలకు తరలిపోతే కఠినంగా అడ్డుకోవాలని ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో మద్యం విధానాన్ని అస్తవ్యస్తం చేసి, నకిలీ బ్రాండ్లతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడారని విమర్శించారు. ఇప్పుడు మద్యం విక్రయాల్లో పారదర్శకత తీసుకొచ్చామని, ఎమ్మార్పీ కంటే ఒక్క రూపాయి ఎక్కువకు విక్రయించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ విషయంలో అవకతవకలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యేలదేనని స్పష్టం చేశారు.



ఫేక్ ప్రచారాన్ని వాస్తవాలతో తిప్పికొట్టండి..
ప్రభుత్వంపై జరుగుతున్న ఫేక్ ప్రచారాలను వాస్తవాలతో సమర్థంగా తిప్పికొట్టాలని నేతలకు సూచించారు. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా అనేక సేవలను ఆన్‌లైన్‌లోనే అందిస్తున్నామని, క్యూఆర్ కోడ్, బ్లాక్ చెయిన్ టెక్నాలజీతో భద్రమైన పట్టాదారు పాస్ పుస్తకాలను జారీ చేస్తున్నామని వివరించారు. నియోజకవర్గాల్లోని దీర్ఘకాలిక సమస్యలను సుమోటోగా స్వీకరించి పరిష్కరించాలని, తద్వారా ఎమ్మెల్యేలకు ప్రజల్లో మంచి పేరు వస్తుందని అన్నారు. ప్రజల సమస్యల పట్ల మానవత్వంతో స్పందిస్తే సానుకూల దృక్పథం ఏర్పడుతుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా భూ వివాదాల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నామని, 2027 మార్చి నాటికి భూ రికార్డుల ప్రక్షాళన పూర్తి చేస్తామని చంద్రబాబు వెల్లడించారు. 'సంజీవని' ప్రాజెక్టు ద్వారా డిజిటల్ హెల్త్ రికార్డులు రూపొందిస్తున్నామని, గత మూడేళ్లుగా విద్యుత్ ఛార్జీలు పెంచలేదని గుర్తుచేశారు. గత సమావేశంలో ఎమ్మెల్యేలు లేవనెత్తిన అంశాలను సమీక్షించి, 175 నియోజకవర్గాల్లో రూ.20,400 కోట్ల విలువైన 616 అభివృద్ధి పనులను మంజూరు చేసినట్లు ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు.

## తాతా మధు వ్యాఖ్యలపై కేసీఆర్ క్షమాపణ చెప్పి ఆయనతో రాజీనామా చేయించాలి

మొదటి పేజి తరువాయి

ఇందుకు సభలో ఆమోదం లభించింది.

స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై భారాస ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలపై శాసనసభ మండిపడింది. ఆయన మాటలు సభాపతి స్థానానికే కాక.. మొత్తం అసెంబ్లీకి, నాలుగు కోట్ల మంది ప్రజలకు అవమానకరమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఇది తెలంగాణకు చీకటి రోజని వెల్లడించారు. స్పీకర్ మాతృమూర్తిని అవమానించడం బాధాకరమని మంత్రి సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో భావోద్వేగానికి గురైన స్పీకర్ ప్రసాద్‌కుమార్ కంటతడి పెట్టారు. అధికారపక్షానికి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలతోపాటు భాజపా, ఎంఐఎం, సీపీఐ సభ్యులు సైతం భారాస ఎమ్మెల్సీ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించి, చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ మధు స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడంతోపాటు దుర్భాషలాడారని తెలుసుకొన్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తీవ్రంగా స్పందించారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దళిత ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు స్పీకర్‌కు, శాసనమండలి ఛైర్మన్‌కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం మధ్యాహ్నం సమయంలో ఈ అంశంపై శాసనసభలో ప్రత్యేకంగా చర్చించారు. మంత్రులు శ్రీధర్‌బాబు, లక్ష్మణ్‌కుమార్, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, సీతక్కలు మాట్లాడుతూ.. తాతా మధు ఎమ్మెల్సీ సభ్యత్వం రద్దు చేయడంతోపాటు ఆయనపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. భారాస దళిత వ్యతిరేక పార్టీ అని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ధ్వజమెత్తారు. భాజపా, మజ్లిస్ నేతలు సైతం తాతా మధుతో రాజీనామా చేయించాలని కోరారు.



ఇది క్షమించరాని నేరం: సీఎం

స్వతంత్ర భారతంలో ఒక సభాపతికి ఇలాంటి అవమానం ఎప్పుడూ జరగలేదని, ఇంత అభ్యంతరకర భాషను వాడటం ఎప్పుడూ చూడలేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. 'ఇలాంటి వ్యాఖ్యలను క్షమిస్తే చట్టసభలకు గౌరవం, మర్యాద ఉండవు. సభా సంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత మనపై ఉంది. సభలో ముఖ్యమంత్రైనా, శాసనసభ్యుడైనా స్పీకర్‌కు ఒకటే. అలాంటి వ్యక్తి మనసు గాయపడేలా భారాస వ్యవహరించింది. ఈ ఘటన గడ్డం ప్రసాద్‌కుమార్ ఒక్కరికే సంబంధించినది కాదు. మొత్తం సభ్య సమాజానికే జరిగిన అవమానంగా భావించాలి. స్పీకర్ పదవి ఒక అత్యున్నత స్థానం. సభాపతిని గౌరవించడం మన సంప్రదాయం. అలాంటి స్థానంలో ఉన్న వ్యక్తిపైనా, ఆయన కుటుంబసభ్యులపైనా సభ్య సమాజం తలదించుకునేలా కొంతమంది మాట్లాడారు. నేను జడ్పీటీసీగా, ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా, ఎంపీగా అన్ని సభలనూ చూశాను. కానీ, ఇంత అభ్యంతరకర భాషను వాడటం ఎప్పుడూ చూడలేదు. ఇది అనాలోచితంగా జరిగిన చర్య కాదు. కేసీఆర్ తన ఎమ్మెల్యేలను నిన్న పిలిపించుకుని స్పీకర్‌పై పథకం ప్రకారమే ఉసిగొల్పారు. తెలంగాణ వస్తే దళితుడిని సీఎం చేస్తానని, మూడెకరాల చొప్పున ఇస్తానని, దళితబంధు ఇస్తామని నమ్మించి.. దళిత ఉపముఖ్యమంత్రిని బర్తరఫ్ చేశారు. నేరెళ్లలో ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్న దళితులను లారీలతో తొక్కించి చంపారు. ఒక దళితుడిని కాంగ్రెస్ సీఎల్పీ నాయకుడిని చేస్తే పార్టీ ఫిరాయింపులు ప్రోత్సహించి, ప్రతిపక్ష హోదా నుంచి తొలగించారు. భారాసది దళిత వ్యతిరేక ఆలోచన, వైఖర్లను అందరం ముక్తకంఠంతో ఖండించాలి. ప్రభుత్వం సంయమనం పాటిస్తుంటే చేతకానితనంగా భావిస్తున్నారు. అదిరించి, బెదిరించి వ్యవస్థలను లొంగదీసుకుంటామంటే చూస్తూ ఊరుకోం. తాతా మధు వ్యాఖ్యలపై కేసీఆర్ క్షమాపణ చెప్పి, ఆయనతో రాజీనామా చేయించాలని సభా నాయకుడిగా నేను డిమాండ్ చేస్తున్నా" అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ చర్చ సమయంలో భాజపా నేతలు 22ఏపై చర్చించాలని పోడియం వద్దకు వచ్చి నిరసన తెలిపారు. అనంతరం వారు అక్కడే బైఠాయించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. అత్యంత అవమానకరంగా స్పీకర్‌నుద్దేశించి మాట్లాడితే.. చర్చకు ఇంతకంటే ప్రాధాన్యమున్న అంశం ఏముంటుందని ప్రశ్నించారు. భారాస వేసిన అపవాదు, దుర్మార్గాలను భాజపా ఎందుకు కాపాడుతోందని నిలదీశారు. భారాస ఎమ్మెల్సీ తాతా మధును భాజపా సమర్థిస్తోందా అని ప్రశ్నించారు. అందరం ముక్తకంఠంతో ఖండించాల్సిన సమయమని, రాజకీయాలకు అతీతంగా వ్యవహరించి ఇలాంటి దుర్మార్గపు పోకడలను నియంత్రించాలని సూచించారు.

## నా కొడుకుని చూసి చాలా గర్విస్తున్నా
### సీఎం విజయ్ తండ్రి చంద్రశేఖర్

తమిళనాడు: తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ చుట్టూ తిరుగుతున్న రాజకీయ, వ్యక్తిగత వివాదాల వేళ విజయ్ తండ్రి, సీనియర్ దర్శకుడు ఎస్.ఏ. చంద్రశేఖర్ చేసిన తాజా వ్యాఖ్యలు సినీ, రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. ఇటీవల జరిగిన పలు రాజకీయ పరిణామాలు, అసెంబ్లీ వ్యాఖ్యల అనంతరం మాట్లాడిన ఆయన... తన కొడుకుని చూసి తాను ఎంతో గర్వపడుతున్నాను అంటూ కుమారుడికి పూర్తి మద్దతుగా సంచలన ప్రకటన చేశారు. గతంలో విజయ్‌తో ఉన్న విభేదాలు, వ్యక్తిగత వివాదాల వల్ల దూరంగా ఉంటున్నారనే ప్రచారానికి చెక్ పెడుతూ, ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ఆయన విజయ్ వైఖరిని గట్టిగా సమర్థించారు. మహిళల గౌరవం, రాజకీయ మర్యాదలపై సభలో విజయ్ తీసుకున్న స్పష్టమైన నిర్ణయాలు, ప్రతిపక్ష విమర్శలను తిప్పికొట్టిన తీరు పట్ల ఒక తండ్రిగా తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చాయని పేర్కొన్నారు. తమ కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని ప్రత్యర్థి పార్టీలు చేస్తున్న చవకబారు ఆరోపణలను ప్రజలు నమ్మరని, కొడుకు విజయాన్ని, పట్టుదలను చూసి గర్విస్తున్నానని ఎస్.ఏ. చంద్రశేఖర్ స్పష్టం చేశారు. తండ్రి నుంచి వచ్చిన ఈ బహిరంగ మద్దతుతో టీవీకే వర్గాలు, విజయ్ అభిమానుల్లో సరికొత్త ఉత్సాహం నిండింది.

## మహిళల ముందు హరీశ్ రావు బట్టలు విప్పుతారా?

హైదరాబాద్: శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అత్యంత హేయమైన, అనుచిత వ్యాఖ్యలు చేసి, ఇప్పుడు ఏమీ ఎరుగనట్లు తప్పించుకోవాలని చూస్తున్నారని పంచాయతీరాజ్, మహిళా సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అసెంబ్లీలో ఆమె మాట్లాడుతూ... బీఆర్ఎస్ నేతల తీరును ఎండగడుతూ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. "సభలో దళిత వర్గానికి చెందిన స్పీకర్ స్థానానికి గౌరవం ఇవ్వకపోగా, గతంలో ఎప్పుడో మరణించిన ఆయన మాతృమూర్తిని ఉద్దేశించి అంత నికృష్టమైన భాష మాట్లాడటం ఏ రకమైన సంస్కారం?" అని నిలదీస్తూ కంటతడి పెట్టారు. సీతక్క ఆవేదన చూసి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కూడా సభలోనే కన్నీళ్లు పెట్టుకోవడంతో వాతావరణం అత్యంత గంభీరంగా మారింది. సభలో ప్రతిపక్ష నేతల తీరుపై మండిపడ్డ సీతక్క.. "సబితా ఇంద్రారెడ్డిని నిజంగా తోసింది ఎవరో విజువల్స్ చూస్తే తెలుస్తుంది. మహిళా ఎమ్మెల్యేలను ముందు పెట్టుకుని రావడం ఏంటి? హరీశ్ రావు మహిళల ముందు బట్టలు విప్పుతారా?" అని సంచలన వ్యాఖ్యలు చేశారు. "మహిళా ప్రజాప్రతినిధులను సురక్షిత ప్రాంతానికి పంపి, ఆ తర్వాత పురుష నేతలు నిరసనకు రావడం పద్ధతి. కానీ మహిళలను అడ్డుగా పెట్టుకుని రాజకీయం చేయడం దారుణం" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల్లో ఉన్న మహిళా పోలీస్ అధికారులపై బీఆర్ఎస్ నేతలు చేయిచేసుకుని, దుర్భాషలాడిన దృశ్యాలు రికార్డయ్యాయని, చట్టాన్ని ఉల్లంఘించి పోలీసులను కొట్టిన ఎమ్మెల్యేలపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చట్టసభలు దేవాలయం లాంటివని, బీఆర్ఎస్ మహిళా నేతలు ఈ విషయంలో ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. "సొంత చెల్లెలు కవితను పార్టీ నుంచి బహిష్కరించినప్పుడు లేని బాధ, హరీశ్ రావును ఏదైనా అంటే ఎందుకు వస్తోంది?" అని సీతక్క బీఆర్ఎస్ నేతలను సూటిగా ప్రశ్నించారు.

## ఇరాన్‌తో యుద్ధంలో గెలిస్తే గ్యాలన్ పెట్రోల్ 2 డాలర్లకే



ఢిల్లీ: ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధంలో అమెరికా గెలిస్తే చమురు ధరలు భారీగా పడిపోతాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గ్యాసోలిన్ ధర గ్యాలన్‌కు 2 డాలర్ల కంటే తక్కువకు చేరుకుంటుందని ఆయన జోస్యం చెప్పారు. తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్' వేదికగా ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. "ఇరాన్‌తో యుద్ధంలో మనం గెలిచినప్పుడు, మిగతావన్నీ పడిపోతున్నట్లే చమురు ధరలు కూడా వేగంగా పడిపోతాయి. మొదట గ్యాలన్ ధర మూడు డాలర్లకు, ఆ తర్వాత రెండు డాలర్ల కంటే తక్కువకు చేరుకుంటుంది. ఇదంతా చాలా వేగంగా జరిగిపోతుంది. ఇరాన్ ఎప్పటికీ అణ్వాయుధాన్ని తయారు చేయలేదు. మేక్ అమెరికా గ్రేట్ అగైన్ (ఎంఏజీఏ)!" అని ట్రంప్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ప్రస్తుతం అమెరికాలో గ్యాసోలిన్ సగటు ధర గ్యాలన్‌కు సుమారు 4.15 డాలర్లుగా ఉంది. లేబర్ డే సమయంలో ఇది రికార్డు స్థాయి కావడం గమనార్హం. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ ఆయిల్ బ్యారెల్‌కు 97 డాలర్ల వద్ద, వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ (డబ్ల్యూటీఐ) 92 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ట్రంప్ వ్యాఖ్యలపై ఇరాన్ కూడా ఘాటుగా స్పందించింది. ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బాఘర్ ఘాలిబాఫ్ మాట్లాడుతూ.. తమ దేశ ఇంధన వనరులపై దాడి చేయాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఇరాన్ ఆయిల్, గ్యాస్ ఉత్పత్తి వ్యవస్థలు బహిరంగంగానే ఉన్నాయని, అయితే అమెరికా ఆస్తులు కూడా అదే విధమైన బలహీనతను పంచుకుంటాయని ఆయన గుర్తుచేశారు. గతంలో ఇరాన్ ఆయిల్ ట్యాంకర్ల విషయంలో అమెరికా చేసిన వ్యాఖ్యలను, దానికి తాము ఇచ్చిన సమాధానాలను ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఇదిలా ఉంటే.. ఇరాన్‌కు చెందిన నౌకలపై దాడులకు సంబంధించి అమెరికా సెంట్రల్ కమాండ్ అధికారులు చర్చలు జరుపుతున్నట్లు గతంలో వార్తలు వచ్చాయి. అయితే, ఈ వివాదం ఎప్పుడు ముగుస్తుందో, ప్రపంచ ఇంధన మార్కెట్లపై దాని ప్రభావం కచ్చితంగా ఎలా ఉంటుందో అనే దానిపై ట్రంప్ వ్యాఖ్యలు మినహా స్వతంత్రంగా ఎలాంటి ధ్రువీకరణ లేదు.

## నన్నేమైనా అంటే నిజాలు బయటకు వస్తాయి

అమరావతి: మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటుపై కీలక ప్రకటన చేశారు. దసరా పండుగ ముగిసిన మరుసటి రోజే తన కొత్త పార్టీని ప్రకటిస్తానని వెల్లడించారు. సోమవారం విజయవాడలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో టీడీపీ, వైసీపీలకు ప్రత్యామ్నాయంగా తన పార్టీ నిలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. తెలుగుదేశం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలు రెండూ కుటుంబ పార్టీలేనని విజయసాయిరెడ్డి విమర్శించారు. ఒకరు అధికారం కోల్పోతే మరొకరు అధికారంలో ఉండాలని చూస్తున్నారని, ఈ నేపథ్యంలోనే రాష్ట్రానికి మూడో ప్రత్యామ్నాయం అవసరమని తాను భావిస్తున్నానని అన్నారు. తన వెనుక ఎంతమంది ఉన్నారనేది రాబోయే ఆరు నెలల నుంచి ఏడాదిలోపు అందరికీ తెలుస్తుందని చెప్పారు. తాను అమరావతికి వ్యతిరేకం కాదని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వంపై ఆయన పరోక్షంగా హెచ్చరికలు జారీ చేశారు. వైసీపీలోని కోటరీ మళ్లీ తనను నమ్మకద్రోహి అంటూ రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తే, తన దగ్గర ఉన్న అనేక నిజాలను బయటపెట్టాల్సి వస్తుందని అన్నారు. తన పార్టీ కేఏ పాల్ పార్టీలా ఉంటుందని మంత్రి బొత్స సత్యనారాయణ చేసిన వ్యాఖ్యలపై సాయిరెడ్డి ఘాటుగా స్పందించారు. అసలు బొత్స ఎన్ని పార్టీలు మారారో, వైఎస్ మరణం తర్వాత ఎలా మాట్లాడారో గుర్తుచేసుకోవాలని ఎద్దేవా చేశారు. ప్రజాధనాన్ని దోచుకుని పార్టీ పెడుతున్నారని మంత్రి సత్యకుమార్ చేసిన ఆరోపణలపై బదులిస్తూ.. "నేను ప్రజాధనం దోచుకుంటే నాపై కేసులు పెట్టి అరెస్టు చేయమనండి" అని సవాల్ విసిరారు. తనకు బీజేపీతో మంచి సంబంధాలు ఉన్నాయని, ఆ విషయం బహుశా మంత్రికి తెలియదేమోనని వ్యాఖ్యానించారు. తన కొత్త పార్టీకి ముఖ్యమంత్రి అభ్యర్థిగా తాను ఉండబోనని, సమర్థులైన వ్యక్తినే ఆ స్థానంలో నిలబెడతామని విజయసాయిరెడ్డి తెలిపారు. ఆసక్తితో 'రెడ్డి' సామాజిక వర్గం ఆవిర్భావం, రెడ్డి రాజుల పాలనపై 350 పేజీల పుస్తకం రాసినట్లు ఆయన వెల్లడించారు.

## అభివృద్ధితో ఓటు బ్యాంకును పెంచుకుందాం: చంద్రబాబు

అమరావతి: అభివృద్ధితో ఓటు బ్యాంకును పెంచుకుందాం.. ఓటు వేయని వారినీ మార్చుకుందాం అని తెదేపా అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. తెదేపా లీడర్‌షిప్ కాంక్లేవ్‌లో 2వ రోజు సుస్థిర అభివృద్ధిపై జరిగిన చర్చలో పాల్గొన్న ఆయన.. రాష్ట్ర స్థూల అభివృద్ధితో నియోజకవర్గాల అభివృద్ధిని అనుసంధానం చేసి ప్రజల్లో సానుకూల అభిప్రాయం పెంచాలని సూచించారు. 2026-27లో రాష్ట్ర జీఎస్డీపీ రూ.20.35 లక్షల కోట్లుగా ఉందని, 15-20 రంగాల్లో అభివృద్ధి ద్వారా జీఎస్డీపీని మరింత పెంచాలన్నారు. మూడేళ్లలో రూ.35 వేల కోట్లతో 36 ప్రాజెక్టులు పూర్తి చేస్తామని, అన్ని ప్రాజెక్టులు పూర్తయితే 1,250 నుంచి 1,400 టీఎంసీల నీటిని నిల్వ చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. గూగుల్ వంటి డేటా సెంటర్లతో భారీగా ఉద్యోగాలు, లక్షలాది మందికి ఉపాధి లభిస్తుందని, నీటి లభ్యత సమస్య కాదని చంద్రబాబు స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సక్సెస్ స్టోరీలు సృష్టించి ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు.

## పార్టీ పదవుల్లో ఉన్నవారిని గౌరవించాల్సిందే

అమరావతి: పార్టీ పదవుల్లో ఉన్నవారిని మంత్రులైనా, ఎమ్మెల్యేలైనా గౌరవించాల్సిందేనని, పార్టీనే సుప్రీం అన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని తెదేపా జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేశ్ స్పష్టంచేశారు. కార్యక్రమంలో పార్టీ సంస్థాగత బలోపేతం, కార్యక్రమాల నిర్వహణపై జరిగిన చర్చలో ఆయన పాల్గొన్నారు. పార్టీ ఏదైనా పని చెబితే దానికే మొదటి ప్రాధాన్యమివ్వాలని లోకేశ్ తెలిపారు. "క్వాంటమ్ టవర్స్‌కు సంబంధించిన కార్యక్రమానికి నన్ను ఆహ్వానిస్తే... అదే సమయంలో పార్టీ అప్పగించిన పని ఉండటంతో అదే నాకు ముఖ్యమని చెప్పి, ఆ కార్యక్రమానికి వెళ్లలేదు" అని ఆయన సొంత అనుభవాన్ని వెల్లడించారు. "పార్టీ ఇచ్చిన పనుల్ని తప్పనిసరిగా చేయాల్సిందే. పార్టీ పదవుల్లో ఉన్నవారు.. పార్టీ కార్యక్రమాలకు రావడానికి ఎవరి అనుమతీ అవసరం లేదు" అని స్పష్టం చేశారు. పార్టీ జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు బీఫారం ఇవ్వకపోతే... ఇక్కడున్నవారెవరూ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు కాలేరన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని ఆయన పేర్కొన్నారు. "పార్టీని నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తు ఉండదన్న విషయాన్ని ప్రతి క్షణం గుర్తుంచుకోవాలి. నియోజకవర్గాల్లో పార్టీ కార్యక్రమాలు ఎలా జరుగుతున్నాయో నిరంతరం సమీక్షించుకోవాలి" అని కోరారు.

## ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ... డిప్యూటీ సీఎం



హైదరాబాద్: స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి మాయని మచ్చని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఈ వ్యాఖ్యలతో బీఆర్ఎస్ భావజాలం, ఆలోచన స్పష్టంగా అర్థమవుతోందని తెలిపారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడారు. ఇది స్పీకర్‌కు కాదు సభకు జరిగిన అవమానం అని తెలిపారు. తాతా మధు, నవీన్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని సభ తీర్మానించిందన్నారు. యావత్ చట్టసభనే బీఆర్ఎస్ సభ్యులు అవమానించారు. సభాపతిని అంటే సభ మట్నత్తాన్ని అన్నట్లే దళిత వర్గాల్లో పుట్టి ఎదిగి వచ్చిన వ్యక్తి స్పీకర్ గడ్డం ప్రసాద్ అని తెలిపారు. ఫ్యూడల్ విధానం మీద పోరాడిన చరిత్ర ఈ సభకు ఉందన్నారు. ఫ్యూడల్ భావజాలం నుంచి పుట్టిందే బీఆర్ఎస్ అని ప్రస్తుతం ఫాంహౌజ్ కుట్ర నడుస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తాతా మధు, నవీన్ రెడ్డిలపై చర్యలకు మంత్రి దామోదర్ రాజనర్సింహా ప్రవేశపెట్టిన తీర్మానాన్ని భట్టివిక్రమార్క బలపరిచారు. తీర్మానాన్ని మండలి ఛైర్మన్‌కు పంపాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు.

## శుభ్రత పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి.




సర్పంచ్ వజ్రమ్మ.గట్టు (శివసూర్య ) గట్టు మండలంమాచర్ల గ్రామపంచాయతీలో దోమల మందు పిచికారి చేయించిన మాచర్ల సర్పంచ్ బి వజ్రమ్మ తిమ్మప్ప. మాచర్ల గ్రామంలో పారిశుధ్యంలో భాగంగా డ్రైనేజీలు మరియు గడ్డి ఎక్కువగా ఉన్న ప్రదేశాలలో దోమలమందును గ్రామపంచాయతీ వర్కర్లతో దోమల మందును పిచికారి చేయడం జరిగింది. సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు ప్రతి ఇంటి ముందు మురుగునీరు నిలువ ఉండనీయకుండగా జాగ్రత్త పడాలని, లేకపోతే దోమలు వాటిపై వాలి గుడ్లు పెట్టి ఎక్కువగా తయారయ్యే ప్రమాదం ఉందని సూచించారు. దానికి నివారణగా దోమల మందును పిచికారి చేయించారు. ప్రజలు రోగాల బారిన పడకుండా, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే గ్రామంలో ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాల్లో శుభ్రత పరిశుభ్రత పాటించాలని, దుర్వాసన లేకుండా చూసుకోవాలని, గ్రామ ప్రజలందరూ సహకరిస్తే అందరి ఆరోగ్యాలు బాగుంటాయని ఈ సందర్భంగా సర్పంచ్ వజ్రమ్మ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పెద్దింటి సుదర్శన్ , తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరులో ఘనంగా బిజెపిలోకి చేరికలు:

### ఎమ్మిగనూరు పట్టణం నుండి 20 కుటుంబాలు ఆలాగే మండలాలనుండి దాదాపుగా 25 కుటుంబాలు కాషాయ తీర్థం పుచ్చుకున్నారు.



ఎమ్మిగనూరు,శివసూర్య, సెప్టెంబర్ 8:కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు పట్టణంలోని బిజెపి అసెంబ్లీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు అక్కమ్మ తోట రామకృష్ణ అధ్యక్షతన మరియు దీూా 1 లలిత్ జైన్ గారు,



జిల్ల అధికార ప్రతినిధి గురురాజ్ దేశాయ్ గారు, బిజెపి సినియర్ నాయకులు తొగట నరసింహులు మరియు పట్టణ అధ్యక్షుడు దయసాగర్ గారి అధ్వర్యంలో పార్టీ చేరికల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మిగనూరు నియొజకవర్గం నుండి దాదాపుగా 45 కుటుంబాలు బిజెపిలో చేరగా, జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ వారికి కాషాయ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా అక్కమ్మ తోట రామకృష్ణ మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై ప్రజలు స్వచ్ఛందంగా బిజెపిలో చేరుతున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బిఎల్ నారాయణ, చైర్మన్ రామన్న గౌడ్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు మజార లోకేష్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి, బీజేవైఎం ఎమ్మిగనూరు పట్టణ అధ్యక్షులు బంగి రాజేష్, ఎమ్మిగనూరు పట్టణ ఉపాధ్యక్షులు గాజుల సురేంద్ర, నందవరం మండలం బీజేవైఎం అధ్యక్షులు వాల్మీకి దండు వీరేష్, ౹ాజ మోర్చా మండల అధ్యక్షులు డానియల్, ఎస్సీ మోర్చా నాయకులు కల్లేలు శివ, రజక సంఘం నాయకులు హనుమన్న, చేనేత వీరేష్ మూడో వార్డు ఇంచార్జ్, టౌన్ మాజీ అధ్యక్షులు జట్టప్ప, సీనియర్ నాయకులు ఈరన్న గౌడ్, 19 వ వార్డు డీలర్ రంగస్వామి, 17వ వార్డు రాముడు, గుడేకల్ ఈరన్న, నర్సారెడ్డి, 23వ వార్డు ఇంచార్జ్ మిరియాల వినయ్, బిజెపి నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు...

## కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారులు సస్పెండ్ చేయాలి

## సస్పెండ్ అయిన ఉపాధ్యాయుడు ఖజాభాషతో భేరసారాలు

సస్పెండ్ అయిన ఉపాధ్యాయుని ఎస్ సి ఆర్ టి ట్రైనింగ్ క్లాసెస్ నందు రిసోర్స్ పర్సన్ గా ఎలా వినియోగించుకుంటారని విద్యార్థి సంఘాల ఆగ్రహం



**ఎమ్మిగనూరు,శివసూర్య,సెప్టెంబర్ 8:కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి సుధాకర్ గారిని తక్షణమే సస్పెండ్ చేయాలని యుఎస్ఎఫ్ఐ, బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థి, యువజన సమాఖ్య నాయకులు ఉదయ్, శేఖర్ నాయుడు మంగళవారం రోజున ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఉద్దేశించి మాట్లాడాలి వారు మాట్లాడుతూ గత జూన్ ఆరో తారీఖున సస్పెండ్ చేసిన దుబారి ఖాజాభాష గారు ప్రభుత్వ ఉపాధ్యాయుడైయుండి ప్రైవేటు కోచింగ్ సెంటర్లు నిర్వహించడంపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ విద్యార్థి సంఘం నాయకులు ఇచ్చిన ఫిర్యాదుకు స్పందించి విద్యాశాఖ ఉపాధ్యాయుని సస్పెండ్ చేసిందని ఆరు నెలల కాలం పాటు సస్పెన్షన్ ఎదుర్కొన్నటువంటి ఉపాధ్యాయుడిని ఏ విధంగా తిరిగి క్లస్టర్ క్లాసెస్ ట్రైనింగ్ నందు రిసోర్స్ పర్సన్ గా వినియోగించుకుంటారని దీనిలో విద్యాశాఖ అధికారుల అలసత్వం మరియు దుబారి కాజా భాషా గారితో విద్యాశాఖ అధికారులు చేస్తున్న బేరసారాలే కారణమని విద్యార్థి సంఘ నాయకులు ఆరోపించారు సస్పెన్షన్ ఎదుర్కొంటున్నటువంటి కాజా భాషా గారిపై విద్యార్థి సంఘం నాయకులు చైల్డ్ రెడ్ కమిషన్ను ఆశ్రయించామని ఆ ఎంక్వయిరీ పూర్తయినంతవరకు తిరిగి విధుల్లో కి తీసుకోకూడదని డిమాండ్ చేశారు**

# మంచి మానవ సంబంధాలే గెలుపునకు కారణం....(శాస్త్రీయ విశ్లేషణ)





సామాజిక శాస్త్రవేత,కవి, రచయిత, డా. మేడపాటి ఇమ్మానుయేల్ .

అమరావతి,శివసూర్య, సెప్టెంబర్ 8:మనది...అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం. గెలిచిన వారు పార్లమెంట్/అసెంబ్లీ మెంబర్స్ అవుతారు . ఎన్నికల్లో "గెలవటం" చాలా ప్రాధాన్యతను సంతరించుకుంటుంది. నిలబడి వారందరు నెగ్గరు, గెలుపు ఎవరో ఒక వ్యక్తికే వస్తుంది.ప్రజలు ఎవ్వరికి ఓట్లేస్తారోఎవరికి ఓట్లయ్యేరో తెలుసుకోపం చాలా కష్టం.ప్రజల నాడి పసిగట్టడాన్కి చేసే సర్వేలు కూడా చాలా సందర్భాలలో తారుమారు అయ్యాయి! ఇదెట్లా?కుల బలం, ధన బలం పెక్క సార్లు ఓడిపోయాయి! ఎందుకని?సాధారణంగా గెలిచే అభ్యర్థికే... ఏ పార్టీ వారయినా టిక్కెట్ ఇవ్వడం జరుగుతుంది . కొన్ని ఓట్ల తేడా తోనే ఏదొక అభ్యర్థిని విజయశీ వరిస్తుంది."సేవయే జీవిత సారం." "గొప్ప కార్యాలు చిన్న పనుల కలయికతో ఏర్పడతాయి."మంచి సేవ, మంచి మానవ సంబంధాలు ఎన్నటికీ విఫలం కాని ఏకైక పెట్టుబడి." "మనం ఇతరులకు సేవ చేస్తున్నప్పుడు, మనల్ని మనం మెరుగుపరుచుకుంటున్నాము; మంచి సేవ, మంచి మానవ సంబంధాలుతో కూడిన ప్రతి..... చర్య, ప్రతి...... మాట, ప్రతి....... సంజ్ఞ సహజంగా అవతల వారి హృదయాలను" ఆకర్షిస్తుంది.ఉదాహరణ,..రాజకీయాల్లో ఉన్న ప్రతి ఒక్కరూ ఈ మాటలు ఓసారి వినాల్సిందే!'అభివృద్ధి చేయగానే ప్రజలు ఓట్లు వేయరు'.. అని మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఓ ఆసక్తికర విషయం చెప్పారు. తన నియోజకవర్గంలో ఎదురైన అనుభవం గురించి వివరించారు. తన నియోజకవర్గంలో ఒక గ్రామానికి కనీసం రోడ్డు..ఇళ్లు, బస్సు కూడా లేదన్నారు. ఆ ఊరిని తాను ఆదర్శ గ్రామంగా మార్చినానన్నారు.. కానీ స్థానిక రాజకీయాల కారణంగా ఎన్నికల ఫలితాలు మాత్రం భిన్నంగా వచ్చాయని చెప్పుకొచ్చారు.మానవ సంబంధాలు అంటే ఆస్తులు, అంతస్తులు కాదు; నమ్మకం, ప్రేమ మరియు పరస్పర గౌరవం ఆధారంగా ఏర్పడే భావోద్వేగ బంధాలు. నేటి యాంత్రిక జీవితంలో క్షీణిస్తున్న ఈ సంబంధాలను కాపాడుకోవడానికి క్షమాగుణం, ఓర్పు మరియు సమయం కేటాయించడం చాలా ముఖ్యం. మన సంబంధాలు మన శారీరక, మానసిక ఆరోగ్యం, పనిలోనూ మరియు జీవితంలోని ప్రతి ఇతర అంశంలోనూ రాణించే మన సామర్థ్యంతో సహా, మన శ్రేయస్సు యొక్క అన్ని కోణాలను ప్రభావితం చేస్తాయి. ఉత్తమ నాయకులు మానవ సంబంధాల సంక్లిష్టతను గౌరవిస్తారు, ప్రామాణికతను పెంపొందిస్తారు మరియు వ్యక్తుల గొప్ప ఆలోచనలు వికసించడానికి ఉమ్మడి వేదికలను సృష్టిస్తారు.ఖరీదయిన కార్లో తిరిగే నాయుకులు కాదు.. ఖాళీ చేసుకుని ఇంటి ఇంటిని అడిగే మంచి సేవాతత్పరుల గూర్చి అటవీ ప్రాంతాల్లోని గిరిజనులు చూస్తూన్నారు."మానవత్వంపై విశ్వాసం కోల్పోకూడదు. మానవత్వం ఒక సముద్రం; ఆ సముద్రంలోని కొన్ని నీటి చుక్కలు మురికిగా ఉన్నంత మాత్రాన, ఆ సముద్రం మురికిగా మారదు. ప్రజల మానవ హక్కులను నిరాకరించడం అంటే వారి మానవత్వాన్నే సవాలు చేయడం."ప్రేమ, కరుణ అనేవి అవసరాలు, విలాసాలు కాదు." వ్యక్తులు ఒకరితో ఒకరు ఎలా వ్యవహరిస్తారో మరియు ఈ పరస్పర చర్యల ప్రభావాలను అధ్యయనం చేయడమే మానవ సంబంధాలుగా నిర్వచించబడింది, ఇది సంబంధాల నిరంతర పరిణామం మరియు వాటి నుండి పొందిన విలువపై దృష్టి పెడుతుంది .ఒక వ్యక్తి అనుభవించగల అనుసంధాన రకాలు భౌతిక, భావోద్వేగ, లేదా జ్ఞాన సంబంధమైనవిగా ఉండవచ్చు. భౌతిక అనుసంధానం అంటే ఒక వ్యక్తి తన చుట్టూ ఉన్న భౌతికేతర ప్రదేశం మరియు పర్యావరణంతో అనుసంధానం కావడం.ఒక ఆరోగ్యకరమైన సంబంధంలో.... శ్రద్ధతో, కరుణతో చూసుకుంటారు. ఆరోగ్యకరమైన సంబంధాలలో ఉన్నవారు, వారి మధ్య అభిప్రాయ భేదాలు ఉన్నప్పుడు కూడా ఒకరిపట్ల ఒకరు దయగా ఉంటారు... ఒకరి సాంగత్యాన్ని మరొకరు ఆస్వాదిస్తారు.ప్రేమగా పలుకరించే నాయకుని కోసం ప్రాణాన్నిసహితం అర్పించే ప్రజాలున్న దేశం మనది.ప్రజా సమస్యల్ని పరిష్కరించడాన్కి కాకిలా వాలిపోయే నాయకులకే ప్రజలు పట్టం కట్టడం కనిపిస్తోంది.మానవ అనుబంధం అంటే, తమ చుట్టూ ఉన్నవారితో సహాయక సంబంధాలు కలిగి ఉన్నప్పుడు ఒక వ్యక్తి అనుభవించే సాన్నిహిత్యం మరియు ఐక్యతా భావం.ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు ఒకరితో ఒకరు సంభాషించుకున్నప్పుడు, ప్రతి ఒక్కరూ తమకు విలువ ఉందని, తమను గమనిస్తున్నారని, తమ మాట వింటున్నారని భావించడమే అనుబంధం. మానవులతో సత్సంబంధాన్ని ఏర్పరచుకోవడం దానిని సాధించడానికి ... దశలు,3 ప్రధాన మానవ సంబంధ నైపుణ్యాలు: సంభాషణ, సానుభూతి, వివాద పరిష్కారం . ఈ నైపుణ్యాలు, వ్యక్తిత్వం, విలువలు మరియు అవగాహనలతో పాటు, ఇతరులతో మనం మమేకమవ్వడానికి సహాయపడతాయి.మెన్సియస్ ప్రకారం తీసుకుంటే, 1)తల్లిదండ్రులు-పిల్లలు, 2)మంత్రి-పాలకుడు, 3)భార్యాభర్తలు, 4)అన్న-తమ్ముడు, 5)స్నేహితుడు-స్నేహితుడు మధ్య ఉండే సంబంధం. ఆ ఐదు సంబంధాలు మరియు మానవ సంబంధం అనే వాస్తవం కన్ఫ్యూషియన్ సంప్రదాయంలో అత్యంత కీలకమైనవి. ప్రతి రకానికి దాని స్వంత లక్షణాలు, ప్రయోజనాలు మరియు సవాళ్లు ఉంటాయి, ఇవి ప్రజలు ఒకరితో ఒకరు ఎలా సంబంధం కలిగి ఉంటారో నిర్దేశిస్తాయి.1924 నుండి 1932 వరకు ఎల్టన్ మాయో మరియు ఫ్రిట్జ్ రోత్లిస్బర్గర్ నిర్వహించిన హాథోర్న్ అధ్యయనాల నుండి మానవ సంబంధాల ఉద్యమం ఉద్భవించింది "మానవ సంబంధాల నిర్వహణ సిద్ధాంతం అనేది ఒక నిర్వహణ విధానం.,"లిమంచి సేవ, బలమైనమానవ సంబంధాలు....ఆకర్షణ శక్తిని బలోపేతం చేయడానికి,"లిలిఅపజయం నుండి కోలుకోవడానికి,సహాయపడతాయి.లిలిలిమరియు మీ గెలుపు అవకాశాల్నికూడా పెంచవచ్చు.మీ కావాల్సినపని నేను చేస్తానని అభయ ఇచ్చే ప్రజా ప్రతినిధి గూర్చి బడుగ, బలహీన వర్గాల ప్రజలు చూస్తూన్నారు.ప్రజలందరితో మంచి సంబందం కల్గియుండటమే విజయాన్కి సూర్తముని పేర్కొనిన మాజీ ముఖ్యమంత్రి మాటలు రాష్ట్ర ప్రజలందంతో కూడా ఆసక్తిని రేపుతున్నాయి.తాను కోరుకుంటున్నది. యిదేనని అనేక మంది చెప్పడం విశేషం.నిజ జీవితంలో... తాను ఒక మ్యారేజి ఫంక్షన్ హల్ - ఓపినింగ్ కు వెళ్ళినప్పుడు అక్కిడకొచ్చిన ఎమ్మెల్యేను తాను విష్ చేసిన సందర్భంలో ఆయన (కొండ బాబు)నన్ను....ఎలా ఉన్నారు? బాగున్నారా? అని నేనెవరో తెలియకుండానే నన్ను అడుగుతుంటే......ఇదే ప్రజలందర్కికూడాకావాల్సింది.ఈ మానవీయ సంబంధమే గెలుపునకు కారణశీ మరలా మరలా అవుతుందని..

**.అని సామాజిక శాస్త్రవేత, కవి, రచయిత, డా. మేడపాటి ఇమ్మానుయేల్ తెలిపారు.**

## పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

కర్నూల్ జిల్లా లోని సంక్షేమ హాస్టల్స్ కి సొంత భవనాలు కేటాయించలి

ఆర్ పి ఎస్ ఎఫ్ జిల్లా మహాసభలు వేదిక మీద నుంచి రాష్ట్ర కార్యదర్శి షాహిద్ ఆఫ్రిది డిమాండ్




**ఎమ్మిగనూరు, శివసూర్య, సెప్టెంబర్ 8:రాష్టంలో పెండింగ్ లోఉన్న ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి అని ఆర్ పి ఎస్ ఎఫ్ జిల్లా మహాసభలు వేదిక మీద నుంచి ఆర్ పి ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షాహిద్**




**ఆఫ్రిది డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా ఎమ్మిగనూరు లో ఆర్ పి ఎస్ ఎఫ్ జిల్లా మహాసభలు స్థానిక కుర్ని ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధులు గా వీఎూా రాష్ట్ర కార్యదర్శి నూర్ అహమ్మద్,ఎమ్మిగనూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు రషీద్, ఏపీయూడబ్ల్యూజె తాలూకా అధ్యక్షులు శ్రీనివాస్ నాయుడు, ఏపీడబ్ల్యూజెఎఫ్ తాలూకా అధ్యక్షులు ఎస్ కె షబ్బీర్, జాప్ జిల్లా కార్యదర్శి రజాక్ పాల్గొన్నారు. అనంతరం జిల్లా మహాసభలు ను ఉద్దేశించి వ్యక్తలు మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతం లో విద్యరంగా సమస్యలు, త్రాగునిరు, సాగునిరు పై ఆర్ పి ఎస్ ఎఫ్ విద్యార్థి సంఘం గత 14 సంవత్సరాలనుండి పోరాటాలు చేస్తుంది రానున్న రోజులలో మరిన్ని పోరాటాలుకు సిద్ధం కావాలి అని పిలుపునిచ్చారు. జెన్ జి యువత మత్తుకు, చెడు వ్యసనాలుకు దూరం ఉండి నాయకత్వం లక్షణాలు పెంచుకోవాలని వారు అన్నారు విద్యార్ధి సంఘం లో పని చేస్తూ విద్యార్థులు మరియు ప్రజల సమస్యలు పరిష్కరించావచ్చు అని ఈరోజు దేశం లో కానీ రాష్టంలో కానీ విద్యార్థులు మరియు విద్యార్థి సంఘాలు అనుకుంటే రాజకీయ మార్పు తీసుకొని రావొచ్చు అని అది కేవలం ఈ జెన్ జి యువత కె సాధ్యమవుతుందని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు.అలాగే ఆర్ పి ఎస్ ఎఫ్ విద్యార్థి సంఘం తరుపున ఏ కార్యక్రమలు చేసిన తమ వంతు పూర్తి మద్దత్తు ఉంటుంది అని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్ పి ఎస్ ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి దిలీప్, డివిజన్ అధ్యక్షులు మాణిక్య ప్రసాద్, నాయకులు నరసింహ, బాబా, మహబూబ్, శైక్ష, తరున్, శంకర్, సాధిక్, రత్నం, అజిజ్ తదితరులు పాల్గొన్నారు**

## స్వయం సహాయక సంఘాల మహిళల జీవనోపాధులపై సెర్ప్ బృందం పరిశీలన

నందవరం, శివసూర్య,సెప్టెంబర్ 08: గ్రామంలోని స్వయం సహాయక సంఘాల మహిళలు



చేపడుతున్న జీవనోపాధి కార్యక్రమాలను నందవరం ఏపీఎం రాఘవేంద్ర ఆధ్వర్యంలో సెర్ప్ (౹ాజు౼ా) బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా నందవరం మండలం ముగతి గ్రామానికి విచ్చేసిన సెర్ప్ బృందం సభ్యులు దస్తగిరి స్వామి విఓ నుండి వివో అధ్యక్షురాలు, కార్యదర్శి, విఒ ఓబిలు చిన్న స్వయం సహాయక సంఘాల మహిళలతో సమావేశమై, వారు నిర్వహిస్తున్న జీవనోపాధి కార్యక్రమాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వం ప్రతి గ్రూప్ సభ్యురాలు ఒక ఎంటర్ప్రెనుర్ (పారిశ్రామిక వేత్త ) చేయాలనే ఉద్దేశ్యాన్ని తెలియచేయడం జరిగింది. ఇందుకు సిబ్బంది పని చేయాలని ఆదేశించడం జరిగింది.మహిళలు




చేపడుతున్న వివిధ ఉపాధి కార్యక్రమాలు, వాటి ద్వారా పొందుతున్న ఆదాయం, ఎదుర్కొంటున్న సమస్యలు తదితర అంశాలపై బృందం సభ్యులు వారితో మాట్లాడారు.సెర్ప్ అధికారి మాట్లాడుతూ, బ్యాంకు లింకేజీ,శ్రీనిధి, సిఐఎఫ్,ఉన్నతి, అప్పులు సక్రమంగా చెల్లించాలి మన డబ్బులు- మన లెక్కలు ప్రతి నెల నెల యాప్ అప్డేట్ చేసుకోవాలి,తిలిపారు.మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు ప్రభుత్వం



అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.సెర్ప్ బృందం తమ జీవనోపాధి కార్యక్రమాలను పరిశీలించి, తమతో నేరుగా మాట్లాడటం పట్ల మహిళలు సంతోషం వ్యక్తం చేశారు.సెర్ప్ టీమ్ విజయవాడ నుండి హనుమాన్ నాయక్ , అడిషనల్ . డైరెక్టర్ వీ౫ా, కి. కుమార స్వామి , పి.ఈ. యల్.ఎచ్.నాన్ ఫార్మ్ జిల్లా డీపీఎం ౹ా౧, నరసమ్మ , ఐబీ ,ఏపీఎం (ణజూఎబ), అయ్యన్న,నందవరం ఏపీఎంరాఘవేంద్ర,యల్.సి జనార్ధన్,సీసీ చిన్నమ్మ , వీఓఏ లు, దస్తగిరి, వెంకటరామిరెడ్డి, మంగమ్మ, మార్తమ్మ స్వయం స్వయం సహాయక చిన్న సంఘాలు లీడర్లు ,మహిళలు హాజరు అయ్యారు.

## ఫిజియోథెరపీతో వేగంగా కోలుకోవచ్చు: డాక్టర్ కార్తీక్

రేఖా నర్సింగ్ హోమ్‌లో ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవ అవగాహన కార్యక్రమం






ఎమ్మిగనూరు,శివసూర్య, సెప్టెంబర్ 8:ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవాన్ని పురస్కరించుకుని కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు పట్టణంలోని రేఖా నర్సింగ్ హోమ్‌లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ ఆర్థోపెడిక్ నిపుణులు డాక్టర్ టి. కార్తీక్ ఫిజియోథెరపీ ప్రాముఖ్యత, దాని ద్వారా కలిగే ప్రయోజనాలపై రోగులకు మరియు



సిబ్బందికి అవగాహన కల్పించారు.శస్త్రచికిత్సలు అవసరం లేని కొన్ని కండరాలు, కీళ్ల సమస్యల్లోనూ, అలాగే శస్త్రచికిత్స అనంతరం రోగులు త్వరగా కోలుకుని సాధారణ స్థితికి చేరుకోవడంలో ఫిజియోథెరపీ కీలక పాత్ర పోషిస్తుందని డాక్టర్ కార్తీక్ తెలిపారు. ఆధునిక జీవనశైలిలో శారీరక శ్రమ తగ్గిపోవడంతో మోకాళ్ల నొప్పులు, వెన్నునొప్పి, కీళ్ల సమస్యలు అధికమవుతున్నాయని పేర్కొన్నారు.సరైన ఫిజియోథెరపీ వ్యాయామాలను నిపుణుల సూచనల మేరకు క్రమం తప్పకుండా చేయడం ద్వారా నొప్పులను నియంత్రించడంతో పాటు శరీర కదలికలు, కండరాల బలాన్ని మెరుగుపరుచుకోవచ్చని సూచించారు. దీర్ఘకాలికంగా ఎముకలు, కండరాల బలహీనత రాకుండా ఉండేందుకు ప్రతిరోజూ తగినంత శారీరక కదలిక, సమతుల్య ఆహారం, నిపుణుల పర్యవేక్షణలో వ్యాయామం చేయడం అవసరమన్నారు.గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలకు ఆధునిక రిహాబిలిటేషన్, ఫిజియోథెరపీ సేవలను మరింత చేరువ చేయడమే తమ లక్ష్యమని డాక్టర్ కార్తీక్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో రేఖా నర్సింగ్ హోమ్ వైద్యులు, ఫిజియోథెరపిస్టులు, సిబ్బంది, రోగులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్త పెన్షన్ దరఖాస్తుల స్వీకరణలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

అర్హులైన ప్రతి ఒక్కరూ పెన్షన్ కు

దరఖాస్తు చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



కర్నూలు,శివసూర్య,సెప్టెంబర్ 8: పెన్షన్‌కు అర్హులైన ప్రతి వ్యక్తి నుంచి దరఖాస్తులు స్వీకరించి, దరఖాస్తుల స్వీకరణలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ నుండి కొత్త పెన్షన్ దరఖాస్తుల అంశం పై మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓ లు, డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్స్,, డిఆర్డిఏ, స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెన్షన్ దరఖాస్తుల ప్రక్రియపై రోజువారీ పర్యవేక్షణ చేపట్టాలని డీఆర్‌డీఏ పీడీ, జిల్లా స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు అధికారిని ఆదేశించారు..ప్రతి రోజు ఇందుకు సంబంధించిన నివేదిక అందచేయాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ పెన్షన్ కు దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. స్వర్ణ గ్రామ-స్వర్ణ వార్డు కార్యాలయాల్లో డిజిటల్ అసిస్టెంట్లు తప్పనిసరిగా విధుల్లో అందుబాటులో ఉండి దరఖాస్తుదారులకు మార్గనిర్దేశం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మున్సిపాలిటీలు, కార్పొరేషన్ లో పెన్షన్ దరఖాస్తులకు అవసరమైన హౌస్ ట్యాక్స్ డాక్యుమెంట్ల జారీ ఆలస్యం కాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు... పెన్షన్ దరఖాస్తుల కోసం స్వర్ణ గ్రామ-స్వర్ణ వార్డు కార్యాలయాల్లో ప్రజలు క్యూ కట్టకుండా అవసరమైన చోట అదనంగా సిబ్బందిని, నాలుగు కంప్యూటర్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి దరఖాస్తుల స్వీకరణను వేగవంతం చేయాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్లను, ఎంపీడీవోలను ఆదేశించారు.. పెన్షన్ దరఖాస్తుల ప్రక్రియకు గడువు తక్కువగా ఉన్నందున వచ్చే వారం రోజులను అత్యంత ప్రాధాన్యతతో వినియోగించుకోవాలన్నారు.. అర్హతను పరిశీలించి, దరఖాస్తులను స్క్రూటినీ చేయాలని, అవసరమైన ధ్రువపత్రాలు సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలించాలన్నారు. ఎక్కడా పొరపాట్లు జరగకూడదని కలెక్టర్ అధికారులను హెచ్చరించారు. చివరి నిమిషంలో ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు పరిశీలన పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తయిన అనంతరం అర్హులైన వారి జాబితాను వెంటనే ప్రచురించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ప్రక్రియను ఆర్డీఓలు నిరంతరం పర్యవేక్షించాలని, ముగ్గురు ఆర్డీఓలతో సమన్వయం చేసుకుని పురోగతిని సమీక్షించాలని కలెక్టర్ డీఆర్‌డీఏ పీడీ ని ఆదేశించారు. అర్హత లేని వ్యక్తులకు పెన్షన్ మంజూరు చేయకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. పెన్షన్ దరఖాస్తుదారులకు అవసరమైన వైద్య ధ్రువపత్రాలను అదే రోజున జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జీజీహెచ్ సూపరింటెండెంట్, డిసిహెచ్ఎస్ లను ఆదేశించారు. ఆన్‌లైన్ ప్రక్రియలో సాంకేతిక కారణాల వల్ల జాప్యం జరిగే అవకాశం ఉంటే, ముందుగా ధ్రువపత్రాన్ని మాన్యువల్‌గా జారీ చేసి, అనంతరం ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. సాంకేతిక సమస్యలు, సర్టిఫికెట్ల జారీ, దరఖాస్తుల స్వీకరణకు సంబంధించి ఏ సమస్య ఎదురైనా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో కర్నూలు మున్సిపల్ కమిషనర్ ఓబులేసు, జిల్లా పరిషత్ సీఈఓ సుధాకర్ రెడ్డి, డిఆర్డిఏ పిడి శ్రీధర్ రావు, జిల్లా స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు అధికారి భాస్కర్ నాయుడు, డీఎంహెచ్వో డా.కామేశ్వర ప్రసాద్, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధీర్ బాబు, సోషల్ వెల్ఫేర్ డిడి రాధిక, డిసిహెచ్ఎస్ డా.జఫ్రుల్లా, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓ లు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

.. హంద్రీనీవాలో 3 ప్రాంతాల్లో నిమజ్జనానికి అవకాశాలు: మంత్రి టీజీ భరత్

.. ప్రస్తుత పరిస్థితిని ప్రజలకు వివరించిన మంత్రి టీజీ భరత్



కర్నూలు,శివసూర్య,సెప్టెంబర్ 8:హంద్రీనీవాలో వినాయక నిమజ్జనం చేసేందుకు ఏర్పాట్లు చేస్తామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో సుంకేసులలో నీటి లభ్యత లేని కారణంంగా కె.సి కెనాల్‌కు నీరు విడుదల చేసే పరిస్థితి కనిపించడం లేదని ఆయన తెలియజేశారు. ప్రస్తుత పరిస్థితిని ప్రజలకు వివరిస్తూ మంత్రి ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 2వ తేదీన అధికారులు నిర్వహించిన సమీక్షలో ఈ నెల 14వ తేదీ వరకు మాత్రమే హంద్రీనీవాకు నీరు తీసుకునేందుకు వీలుంటుందని చెప్పారన్నారు. అప్పుడు కూడా చిన్న విగ్రహాలు మాత్రమే హంద్రీనీవాలో నిమజ్జనం చేసుకునేందుకు వీలుంటుందని చెప్పారన్నారు. తాజాగా జిల్లా ఇన్‌చార్జి మంత్రి నిమ్మల రామానాయుడు, ఇరిగేషన్ ఉన్నతాధికారులతో జరిగిన సమీక్ష సమావేశం తర్వాత.. ఇప్పటి నుండి మరో 12 లేదా 14 రోజుల వరకు హంద్రీనీవాకు నీటిని తీసుకునేందుకు అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. దీంతో పాటు పెద్ద విగ్రహాలు సైతం నిమజ్జనం చేసుకునేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు చేస్తామని అధికారులు చెప్పినట్లు మంత్రి తెలిపారు. హంద్రీనీవాలో మూడు రోజుల పాటు అంటే వినాయకుడిని ప్రతిష్టించిన తర్వాత 5వ రోజు, 7వ రోజు, 9వ రోజు నిమజ్జనం చేసుకునేందుకు ఇప్పుడున్న పరిస్థితిని బట్టి అవకాశాలు ఉన్నాయన్నారు. ఇందులో ప్రధానంగా 5వ రోజు, 7వ రోజు నీటి లభ్యత ఎక్కువగా ఉంటుందని.. నిమజ్జనం చేయడానికి అత్యంత అనుకూలంగా ఉంటుందని తెలిపారన్నారు. 9వ రోజు నిమజ్జనానికి ఎంతమేర అనుకూలత ఉంటుందో ఇప్పుడున్న పరిస్థితిని బట్టి ఖచ్చితంగా అంచనా వేయలేమన్నారు. నిమజ్జనం చేసేందుకు నన్నూర్ టోల్‌గేట్, తడకనపల్లె, ఉలిందకొండ వద్ద హంద్రీనీవాలో ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ మూడు ప్రాంతాల్లో ఏదో ఒక ప్రాంతాన్ని వినాయక నిమజ్జన కమిటీ వారు ఎంపిక చేసి చెబితే.. గత కొన్ని సంవత్సరాలుగా కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ తరుపున నిమజ్జన సమయంలో ఎలాంటి ఏర్పాట్లు చేస్తున్నారో అదేవిధంగా ఈ ఏడాది కూడా నిమజ్జన కమిటీ ఎంపిక చేసిన ప్రాంతంలో కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ తరుపున పూర్తి స్థాయి ఏర్పాట్లు చేస్తామన్నారు. ప్రజలు ఒక అడుగు లేదా అడుగున్నర మట్టి విగ్రహాలు మాత్రమే ఏర్పాటుచేసుకోవాలని ఆయన సూచించారు. చిన్న విగ్రహాలైతే ఇంటి వద్దనే నిమజ్జనం చేసుకునేందుకు వీలుంటుందన్నారు. పెద్ద విగ్రహాల నిమజ్జనం కోసం వినాయక నిమజ్జన కమిటీ, అధికారులు ఎంపిక చేసిన ప్రాంతంలో నిమజ్జనం చేస్తామని మంత్రి టీజీ భరత్ తెలిపారు. ఇక వర్షాలు కురిసేందుకు దేవాదాయ శాఖ తరుపున రాష్ట్ర వ్యాప్తంగా వరుణ యాగం చేయాలని క్యాబినెట్ సమావేశంలో చర్చించామని, కర్నూలులో గాయత్రి గోసేవ సమితి ఆధ్వర్యంలో వరుణ యాగం నిర్వహిస్తామన్నారు. వర్షాలు కురిసి సుంకేసులకు నీరు వస్తే కెసి కెనాల్‌కు నీరు వస్తుందన్నారు. అప్పుడు అక్కడ నిమజ్జనం చేసుకోవచ్చున్నారు. అయితే ఇప్పుడున్న పరిస్థితిని బట్టి కె.సి కెనాల్‌లో నిమజ్జనం చేసేందుకు అవకాశం లేదన్నని అర్థం చేసుకొని సహకరించాలని ఆయన ప్రజలను కోరాను.

## నూతన పెన్షన్లు కోసం దరఖాస్తులు పర్యవేక్షిస్తున్న ---టిడిపి మండల ప్రధాన కార్యదర్శి" బొచ్చు "



మెళియాపుట్టి, శివ సూర్య, సెప్టెంబర్ 08: మెళియాపుట్టి మండలం కోసమాల గ్రామంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి బొచ్చు ప్రసాద్ రావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు బొచ్చు వనజాక్షి నూతనముగా పెన్షన్లు కోసం దరఖాస్తులు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఆదేశాల మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్సిల్ అదే విధముగా ఇంటింటికి వెళ్లి వృద్ధాప్య, వితంతు, వికలాంగులు యొక్క బయోడేటాను సచివాలయ అధికారులకు అందిస్తున్నారు. కొసమాల గ్రామాన్ని మోడల్ విలేజ్ గా తయారు చేయడానికి తన కుటుంబం నిరంతరం ప్రజల కోసం పనిచేస్తున్నట్లు ప్రసాదరావు తెలియజేశారు.అందులో భాగంగా నేడు అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు అందే విధంగా ఉండాలని ఈ పెన్షన్ల ఫారాలను అధికారులకు అందజేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పెన్షన్ లబ్దిదారులు పాల్గొన్నారు.

## చీపురుపల్లిలో సంకల్పం పై అవగాహన కల్పించిన -- సి ఐ కె వెంకటరావు -- ఎస్సై అమీర్ అలీ




మెళియాపుట్టి, శివ సూర్య, సెప్టెంబర్ 08 : మెళియాపుట్టి మండలం చీపురుపల్లి గ్రామంలో మంగళవారం సంకల్పంపై ప్రజలకు అవగాహన కల్పించిన పాతపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ కె వెంకటరావు, మెళియాపుట్టి సబ్ ఇన్స్పెక్టర్ అహమ్మద్ అమీర్ అలీ. అందులో భాగంగా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వారికి పోలీస్ సేవలు మరింత చేరువ చేయాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో మహిళలు, వృద్ధులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ..... మహిళ భద్రత, సైబర్ నేరాలు, మహిళలకు మాదక ద్రవ్యాల నివారణ, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణ పై అవగాహన కల్పించారు. గ్రామంలో ఎలాంటి సమస్యలున్న పోలిసుల దృష్టికి తీసుకు రావాలని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై అమీర్ అలీ మాట్లాడుతూ.... సైబర్ నేరాల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేస్తూ..., ఆన్‌లైన్ మోసాలు, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, ట్రాఫిక్ నిబంధనలు, రహదారి భద్రత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరగాళ్ల మోసపూరిత కాల్స్, మెసేజ్‌లు, అనుమానాస్పద లింకులు, యాప్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలియజేస్తూ......మాదకద్రవ్యాల వినియోగం వల్ల విద్యార్థుల భవిష్యత్తుతో పాటు కుటుంబం, సమాజంపై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు. అలాగే ద్విచక్ర వాహనాలు నడిపే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని సూచించారు. సైబర్ మోసాలకు గురైనప్పుడు భయపడకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీలు, పాస్‌వర్డ్‌లను అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు.'

## అమరావతిలో ఐటి, విద్యాశాఖ మంత్రి ని కలిసిన --- ఎమ్మెల్యే మామిడి గోవిందరావు



మెళియాపుట్టి, శివ సూర్య, సెప్టెంబర్ 08: పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు అమరావతిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన లీడర్షిప్ కాంక్లేవ్‌లో భాగంగా ఐటీ, విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ ని, కేంద్ర విమానయాన శాఖ మంత్రివర్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పాతపట్నం నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యలు మరియు చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రివర్యులతో ఎమ్మెల్యే చర్చించారు. నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.

## తెలుగుదేశం పార్టీ రెండవ రోజు లీడర్షిప్ కాంక్లేవ్‌లో కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే : ఎంజీఆర్



మెళియాపుట్టి, శివ సూర్య ,సెప్టెంబర్ 08: పాతపట్నం శాసనసభ్యులు అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ మెంబర్ మామిడి గోవిందరావు అమరావతిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మక లీడర్షిప్ కాంక్లేవ్ రెండో రోజు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



మార్గదర్శకత్వంలో నిర్వహిస్తున్న ఈ కాంక్లేవ్‌లో పార్టీ నాయకత్వం, సంస్థాగత బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింత సమర్థవంతంగా తీసుకెళ్లడం వంటి అంశాలపై జరిగిన చర్చల్లో ఎమ్మెల్యే భాగస్వాములయ్యారు.రెండో రోజు కాంక్లేవ్‌లో పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడం, ప్రజలకు మరింత చేరువగా ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడం, రానున్న రోజుల్లో పార్టీని మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లే అంశాలపై నాయకులకు దిశానిర్దేశం చేశారు.అధినేత నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పాతపట్నం నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేస్తూ, ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు తెలిపారు.

## స్పీకర్ ను అవనించిన వారిపై చర్యలు తీసుకోవాలి.



గద్వాల్ (శివసూర్య )శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బీఆర్ఎస్ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను యూత్ కాంగ్రెస్ అసెంబ్లి వైస్ ప్రెసిడెంట్ గద్వాల, మాచర్లలక్ష్మణ్ తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా మాచర్లలక్ష్మణ్ మాట్లాడుతూ:నేడు యావత్ తెలంగాణ సమాజంతో పాటు ముఖ్యంగా దళిత సమాజం బాధతో అసెంబ్లీ వైపు చూస్తోందని అన్నారు.గత పది సంవత్సరాల పాలనలో దళితులకు తీవ్ర అన్యాయం జరిగిందని విమర్శించారు. గతంలో భట్టి విక్రమార్క ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో కూడా ఆయనను అవమానించారని గుర్తు చేశారు.ప్రస్తుతం పక్క కుట్ర ప్రకారమే గౌరవ స్పీకర్‌ను అవమానించే ప్రయత్నాలు జరుగయని మండిపడ్డారు. జగదీష్ రెడ్డి నుంచి మొదలుకొని ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాతా మధు సుధరావు వరకు పలువురు నాయకులు స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం దళితుల పట్ల బీఆర్ఎస్ పార్టీకి ఉన్న వైఖరి అద్ధంపడుతుందని అన్నారు.దళిత వ్యతిరేక పార్టీగా బీఆర్ఎస్ వ్యవహరిస్తోందని విమర్శించారు. స్పీకర్ గారిపై చేస్తున్న దుర్భాషలు చూస్తుంటే మనసు కలచివేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.చట్టానికి ఎవరూ అతీతులు కాదని, స్పీకర్‌ను అవమానించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకొని దోషులుగా నిలబెట్టాలని డిమాండ్ చేశారు.కేసీఆర్ అసెంబ్లీకి రారని, ప్రజా సమస్యలపై చర్చ జరగకుండా బీఆర్ఎస్ అడ్డంకులు సృష్టిస్తోందని ఆరోపించారు.తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి 1000 రోజులైన సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అసెంబ్లీలో చర్చ జరుగుతోందని తెలిపారు.ప్రజల ఆస్తులు, భూములు, ఇసుకతో పాటు మనుషుల జీవితాలను కూడా గత పాలనలో దోచుకున్నారని విమర్శించారు. ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని యూత్ కాంగ్రెస్ అసెంబ్లి వైస్ ప్రెసిడెంట్ గద్వాల మాచర్లలక్ష్మణ్ స్పష్టం చేశారు.ఆనాడు పాలనలో రేవంత్ రెడ్డి గారి ఇంటి తలుపులు బద్దలు కొట్టి అరెస్ట్ చేసి జైలుకు పంపారు.అప్పుడు రేవంత్ రెడ్డి గారు మీలాగా డ్రామాలు చేయలేదు ప్రజలను రెచ్చగొట్టలేదు సానుభూతి కోసం చిల్లర రాజకీయాలు చేయలేదు.కేసులు పెట్టారు ఎదుర్కొన్నారుజైలుకు పంపారు.అణచివేయాలని చూశారు మరింత బలంగా పోరాడారు చివరికి ప్రజల కోసం పోరాడి ముఖ్యమంత్రి అయ్యారు అదే నాయకుడి పోరాటం ఇదే మీది అధికారం కోసం ఆరాటం.ఈరోజు ప్రజా ప్రభుత్వంలో అక్రమ అరెస్టులు లేవు ప్రతిపక్షానికి మాట్లాడే స్వేచ్ఛ ఉంది అసెంబ్లీ ఉంది ప్రజల సమస్యలపై ప్రశ్నించే అవకాశం ఉంది.అయినా ప్రతిపక్ష నేతగా అసెంబ్లీలో కూర్చొని ప్రజల గొంతుకగా నిలబడాల్సిన తాగుబోతు కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో కూర్చొని అధికారం కోసం పాచికలు వేస్తుండు.ఇక బావా బామ్మర్దులు నేనే నెక్స్ట్ సీఎం అంటూ నల్ల టీషర్టులు వేసుకుని కొత్త రాజకీయ నాటకానికి తెరలేపారు.బిటీషర్టులు మార్చితే నాయకత్వం రాదు నినాదాలు మార్చితే ప్రజల తీర్పు మారదు డ్రామాలు చేస్తే అధికారం చేతికి రాదు!తెలంగాణ ప్రజలు సినిమా చూస్తున్న ప్రేక్షకులు కాదు. ఎవరు పోరాడారో ఎవరు పారిపోయారో ఎవరు ప్రజల కోసం నిలబడ్డారో ఎవరు కుర్చీ కోసం కొట్టుకుంటున్నారో అన్నీ గమనిస్తున్న మేధావులు.నాడు జైలు గోడల మధ్య కూడా పోరాటం చేసిన నాయకుడు ఒకవైపు నేడు ఫామ్‌హౌస్‌లో కూర్చొని, టీషర్టులు మార్చుకుంటూ సీఎం కుర్చీ కోసం కలలు కనే నాయకులు మరోవైపు తేడా తెలంగాణ ప్రజలకు అర్థమైంది.అధికారం కోసం ఎంత డ్రామా చేసినా ఎన్ని టీషర్టులు మార్చినా ప్రజల మనసులో స్థానం సంపాదించలేకపోతే సీఎం కుర్చీ దక్కదు.

## వినాయక ఉత్సవాలు సోదరభావంతో జరుపుకోవాలి చిగురుమామిడి ఎస్సై జగదీశ్వర్.




:వినాయక చవితి ఉత్సవాలను అన్ని వర్గాల ప్రజలు కలిసికట్టుగా, సోదరభావంతో, ప్రశాంతంగా జరుపుకోవాలని చిగురుమామిడి ఎస్సై పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడిమండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో మంగళవారం శాంతి కమిటీ సమావేశాన్ని ఎస్సై ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల నుండి వివిధ కులాల, మతాల పెద్దలు, యువకులుయూత్ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వినాయక మండపాల ఏర్పాటు విషయంలో నిర్వాహకులు పోలీసు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. మండపాల వల్ల రహదారులపై ట్రాఫిక్ కు, సామాన్య ప్రజలకు, అంబులెన్స్ ల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని స్పష్టం చేశారు. డీజే సౌండ్ ల విషయంలో నిబంధనలు పాటించాలని, రాత్రి వేళల్లో అధిక శబ్దం చేయరాదని సూచించారు.ముఖ్యంగా సోషల్ మీడియాను దుర్వినియోగం చేస్తూ, తప్పుడు వార్తలు, ఇతర మతాలను కించపరిచే విధంగా పోస్టులు పెట్టినా, వాట్సాప్ గ్రూపుల్లో ఫార్వర్డ్ చేసినా అలాంటి వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై గట్టిగా హెచ్చరించారు.ఎక్కడైనా ఏదైనా చిన్న గొడవ జరిగినా, అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, ప్రజలంతా పోలీసులకు సహకరించి చిగురుమామిడి మండలంలో వినాయక చవితి వేడుకలను విజయవంతం చేయాలని ఎస్సై కోరారు. అత్యవసర సహాయం కోసం డయల్ 112 లేదా ఎస్సై నెంబర్ 8712670772 ను సంప్రదించాలన్నారు.

# ప్రపంచంలో ఎటు చూసినా వృద్ధులేనట...అసలు ఊహించగలరా ?

ప్రకృతిలో భాగం మానవాళి కూడా. అక్కడ అన్ని రకాలైన వర్గీకరణలు ఉన్నట్లుగా మానవాళిలోనూ అన్ని రకాలైన వయసు వారు ఉండాలి. అపుడే సృష్టికి అందం, ప్రపంచానికి అభివృద్ధికి అదే కీలకం. అందరూ యువత అయితే ఆవేశం తప్ప ఏమీ మిగలదు, అదే అంతా వృద్ధులు అయితే నైరాశ్యం తప్ప ఉండేది లేదు. అందుకే సమతుల్యమైన జనాభా అంటే అనుభవం కలిగిన వృద్ధులతో పాటు వేడి నెత్తురు కలిగిన యువత కూడా. ఇప్పటిదాకా అలాగే సాగుతూ వచ్చింది కానీ ఇపుడు ఆ గొలుసుకట్టు ఎక్కడో తెగిపోతోంది. ఆ వరసలో తేడా వస్తోంది. ఫలితంగా రానున్న కాలమంతా వృద్ధులదే అవుతోంది. ప్రపంచమే అతి పెద్ద వృద్ధ సమాజంగా మారబోతోంది. తలచుకుంటేనే ఇది ఒకింత కలవరం కలిగిస్తోంది. ఊహకు అందని విధంగా కూడా ఈ ఆవిష్కరణ ఉంది. కానీ ఇదే జరగబోతోంది అని పలు నివేదికలు అయితే స్పష్టం చేస్తున్నాయి. ారాశ్రీంశీ =ఝుం - అధినేతలు కాదంటున్నా.. కామన్ గా కూటమి కార్యకర్తల కొట్లాట? ప్రపంచ చరిత్రలోనే తొలిసారి : ఈ విధంగా వృద్ధ సమాజం ఆవిష్కరించబడడం ప్రపంచంలోనే ఇదే తొలిసారి అని అంటున్నారు. అయిదేళ్ల చిన్నారులను మించిన విధంగా వృద్ధులు జనాభా ఉందని గణాంకాలు తెలియచేస్తున్నాయి. ఇదంతా చాలా నిశ్శబ్దంగా వేగంగా ఇపుడు జరిగిపోతుంది అని అంటున్నారు. దీనికి అనేక కారణాలు ఉన్నాయని అంటున్నారు. ఒక వైపు చూస్తే మానవాళి జీవన ప్రమాణాలు పెరిగాయి. అదే సమయంలోనె జననాలు తగ్గిపోతున్నాయి. ఈ రెండింటి నిష్పత్తిలో భారీ అంతరాయం వల్లనే వృద్ధులు పెరిగి యువత తగ్గిపోతున్న నేపథ్యం ఉందని అంటున్నారు. అందోళనకరమైనా కూడా : వయో వృద్ధులు ఉన్న దేశాలు అతి తొందరలోనె నూటికి తొంబైగా ఉంటాయని అమెరికాకు చెందిన యూఎస్ సెన్సస్ బ్యూరో విడుదల చేసిన యాన్ ఏజింగ్ వరల్డ్- 2025' నివేదిక వెల్లడిస్తోంది. ఈ నివేదిక ప్రకారం చూస్తే అయిదేళ్ల చిన్నారుల కంటే కూడా ప్రపంచంలో 65 ఏళ్లు పైబడిన వారు అధికంగా ఉన్నారని నమోదు అయింది. ఇక ఇదే తీరున అనేక దేశాలలో వేగంగా వృద్ధుల





జనాభా పెరిగిపోతోంది అని అంటున్నారు. ఇప్పటికే ఇలా ఉంటే భవిష్యత్తులో మరింత వేగంగా వృద్ధ జనాభా పెరిగే అవకాశం ఉందని అంటున్నారు. దాంతో ప్రపంచా దేశాలలో ఆర్థిక వృద్ధి నిలిచిపోవడమే కాకుండా అభివృద్ధి సైతం కుంటుపడుతుందని అంటున్నారు.

అలాగే సామాజిక వ్యవస్థకు కూడా ఈ పరిణామం అతి పెద్ద సవాల్ గా మారనుంది అని అంటున్నారు.

ఇక యాన్ ఏజింగ్ వరల్డ్- 2025 నివేదిక ప్రకారం చూస్తే కనుక 2025 నాటికే ప్రపంచవ్యాప్తంగా 65 ఏళ్లు పైబడిన వారి సంఖ్య 85.2 కోట్లుగా ఉంది. అయితే ఇది ఉండనుండగా, 2060 నాటికి అది ఏకంగా 200 కోట్లకు చేరుకుంటుందని ఈ నివేదిక సరిగ్గానే అంచనా వేసింది. దీనిని బట్టి చూస్తే మరో మూడున్నర దశాబ్దాల నాటికి ప్రపంచ జనాభాలో దాదాపు ప్రతి ఐదుగురిలో ఒకరు వృద్ధులే ఉంటారని లెక్క తేలుతోంది. అంటే వృద్ధ సమాజమే ఎటు చూసినా కనిపిస్తుంది అన్న మాట. ఇలా ప్రపంచంలో అనేక దేశాలు తాముగా మానవ వనరులను తగ్గించేసుకుంటాయని అంటున్నారు. రెండు కీలక కారణాలు : ఎందుకు తొందరగా వృద్ధ ప్రపంచం ఆవిష్కరించబడుతోంది అంటే రెండు కారణాలను కీలకంగా ఈ నివేదిక ప్రకారం గుర్తించారు. అందులో మొదటిది ప్రపంచవ్యాప్తంగా సంతానోత్పత్తి రేటు గణనీయంగా తగ్గడం అని స్పష్టం చేస్తున్నారు. ఈ రోజున ప్రపంచం మైండ్ సెట్ ఎలా ఉంది అంటే కుటుంబాలు పెద్దవి వద్దు తక్కువ మంది పిల్లలే చాలు అన్నట్లుగా తయారైంది. ఈ విధంగా చూస్తే ప్రపంచ జనాభాలో 71 శాతానికి పైగా ప్రజలు నివసిస్తున్న దేశాలలో సంతానోత్పత్తి రేటు భారీగా పడిపోయింది. ఒక మహిళకు సగటున 2.1 జననాలు కంటే దిగువకు పడిపోయిందని చెబుతున్నారు. ఇక రెండవ కారణం చూస్తే అన్ని దేశాలలో మెరుగైన ఆరోగ్య సంరక్షణ విధానాలు అమలు అవుతున్నాయి. దాంతో జీవన ప్రమాణాలు పెరగడం వల్ల ప్రజల ఆయుర్దాయం ఒక్కసారిగా అధికం అయింది. దాంతోనే వృద్ధుల సంఖ్య క్రమంగా పెరుగుతూ వస్తోందని నివేదిక పేర్కొంటోంది. భారత్ మీదనే ప్రభావం : ఈ విధంగా వృద్ధ సమాజం ఏర్పడితే అది అతి పెద్ద దేశాలుగా ఉన్న భారత్ చైనాల మీదనే ప్రభవాం పడుతుంది అని అంటున్నారు. అంతే కాదు అధిక వృద్ధుల పెరుగుదల కూడా ఆసియా, ఐరోపా దేశాల్లో ఎక్కువగా కనిపిస్తోంది అని అంటున్నారు. ఇక ఈ రెండు దేశాల్లోనూ ఇప్పటికే సంతానోత్పత్తి రేటు చాలా తక్కువగా ఉంది అని గణాంకాలు చెబుతున్నాయి. ఇక 2050 నాటికి ఒక్క భారత్‌లోనే 60 ఏళ్లు పైబడిన వారి జనాభా 35 కోట్లకు చేరుకుంటుందని అంచనా ఉంది. అలాగే . ఆసియా మొత్తంలో 2060 నాటికి వృద్ధుల జనాభా 120 కోట్లకు పెరుగుతుందని ఈ నివేదిక పేర్కొంది. కేవలం సంపన్న దేశాలకే కాకుండా ఆఫ్రికా లాంటి ఖండాల్లోనూ 2060 నాటికి వృద్ధుల సంఖ్య 249 కోట్లకు చేరుతుందని కూడా ఈ నివేదిక ప్రకారం అంచనా వేశారు. ఇలా వృద్ధులు పెరిగితే కనుక అధి దేశాల ఆర్థిక వ్యవస్థలకు పెను ముప్పుగా మారుతుందని అంటున్నారు. మానవ వనరుల కొరతకు దారి తీస్తుందని అంటున్నారు.



# బిజీ లైఫ్‌లో వ్యాయామమా?.. ఈ 7 నిమిషాల వర్కవుట్‌తో సాధ్యమే!

ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో వృత్తి నిపుణులకు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టే సమయం దొరకడం లేదు. సుదీర్ఘ పని గంటలు, మీటింగ్‌లు, ప్రయాణాలు, ఇంటి బాధ్యతల నడుమ వ్యాయామం కోసం ప్రత్యేకంగా సమయం కేటాయించడం దాదాపు అసాధ్యంగా మారింది. అయితే, సమయం లేదనే కారణంతో శారీరక శ్రమను పూర్తిగా వదిలేయాల్సిన అవసరం లేదు. కేవలం కొన్ని నిమిషాల వ్యాయామం కూడా రోజంతా చురుకుగా ఉంచడానికి, ఎక్కువ సేపు కూర్చోవడం వల్ల కలిగే అనారోగ్య సమస్యలను నివారించడానికి సహాయపడుతుంది. ముఖ్యంగా కేవలం 7 నిమిషాల వర్కవుట్ బిజీ షెడ్యూల్‌లో ఉన్నవారికి ఒక అద్భుతమైన మార్గం. డెస్క్ జాబ్ చేసేవారు గంటల తరబడి ఒకేచోట కూర్చోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయి. అలాంటి వారికి ఈ చిన్నపాటి వ్యాయామం ఒక చక్కటి పరిష్కారం. 7 నిమిషాల వర్కవుట్ యొక్క అతిపెద్ద ప్రయోజనం ఏమిటంటే, వ్యాయామం చేయడానికి అడ్డుగా



ఉండే 'సమయం లేదు' అనే సాకును ఇది తొలగిస్తుంది. దీని కోసం జిమ్‌కు వెళ్లాల్సిన పని లేదు, ఖరీదైన పరికరాలు కొనుగోలు చేయాల్సిన అవసరం అంతకంటే లేదు. ఇంట్లో, ఆఫీస్‌లో చిన్న విరామం దొరికినప్పుడు లేదా ప్రయాణాల్లో హోటల్ గదిలో కూడా ఈ వ్యాయామాలను సులభంగా చేసుకోవచ్చు.

ఏమిటీ 7 నిమిషాల వర్కవుట్?

7 నిమిషాల వర్కవుట్ అంటే కొన్ని రకాల వ్యాయామాలను తక్కువ సమయంలో వేగంగా చేయడం. ఇందులో కార్డియో, శరీర బరువుతో చేసే వ్యాయామాలు, కండరాల కదలికలను మెరుగుపరిచేవి ఉంటాయి. దీనివల్ల శరీరంలోని వివిధ భాగాలకు వ్యాయామం అందుతుంది. కింద సూచించిన వ్యాయామాలను పరికరాలు లేకుండా చేయవచ్చు. ప్రతి వ్యాయామాన్ని 30 సెకన్ల పాటు చేసి, ఆ తర్వాత 15 సెకన్ల విరామం తీసుకుని తర్వాతి వ్యాయామానికి మారాలి.

1. జంపింగ్ జాక్స్: ఇది గుండె వేగాన్ని పెంచడానికి సులభమైన మార్గం. నిటారుగా నిలబడి, కాళ్లను వెడల్పుగా చాస్తూ ఏకకాలంలో చేతులను తల పైకి ఎత్తాలి. తిరిగి యథాస్థానానికి రావాలి. గెంతడం ఇబ్బందిగా అనిపిస్తే, ఒక్కో కాలును పక్కకు జరుపుతూ చేయవచ్చు.

2. బాడీ వెయిట్ స్క్వాట్స్: ఈ వ్యాయామం తొడలు, పిరుదులు, నడుము కండరాలను బలోపేతం చేస్తుంది. కాళ్లను భుజాల వెడల్పులో ఉంచి, కుర్చీలో కూర్చుంటున్నట్లుగా తుంటిని వెనక్కి నెట్టి మోకాళ్లను వంచాలి. ఛాతీని నిటారుగా ఉంచి, నెమ్మదిగా తిరిగి పైకి లేవాలి.

3. పుష్-అప్స్: ఇది ఛాతీ, భుజాలు, చేతులకు బలాన్నిస్తుంది. చేతులను భుజాల కంటే కొంచెం వెడల్పుగా నేలపై ఉంచి, శరీరాన్ని ఒకే సరళరేఖలో ఉంచాలి. ఛాతీని నేల వైపుకు దించి, తిరిగి పైకి నెట్టాలి. కొత్తగా చేసేవారు మోకాళ్లను నేలపై ఆనించి లేదా గోడ సహాయంతో చేయవచ్చు.

4. హై నీస్: ఇది మంచి కార్డియో వ్యాయామం. నిటారుగా నిలబడి, ఒక మోకాలును ఛాతీ వైపుకు పైకి లేపి, వెంటనే మరో మోకాలును పైకి లేపాలి. పరుగెడుతున్నట్లుగా వేగంగా చేయవచ్చు. నెమ్మదిగా చేయాలనుకుంటే మార్చింగ్ లాగా చేయవచ్చు.

5. రివర్స్ లంజెస్: కాళ్లకు బలాన్నివ్వడంతో పాటు శరీర సమతుల్యతను మెరుగుపరుస్తుంది. నిటారుగా నిలబడి, ఒక కాలును వెనక్కి వేసి, రెండు మోకాళ్లు సౌకర్యవంతంగా వంగే వరకు శరీరాన్ని కిందకు దించాలి. ముందు కాలిపై బరువు వేసి తిరిగి పైకి లేచి, మరో కాలితో చేయాలి.

6. ప్లాంక్: పొట్ట, నడుము కండరాలను బలోపేతం చేయడానికి ఇది ఒక అద్భుతమైన వ్యాయామం. మోచేతులను నేలపై ఆనించి, కాళ్లను వెనక్కి చాపి శరీరాన్ని భుజాల నుంచి మడమల వరకు ఒకే సరళరేఖలో ఉంచాలి. పొట్ట కండరాలను బిగబట్టి ఆ స్థితిలో ఉండాలి.

7. గ్లూట్ బ్రిడ్జెస్: ఇది పిరుదుల కండరాలను లక్ష్యంగా చేసుకుంటుంది. వెల్లకిలా పడుకుని, మోకాళ్లను వంచి పాదాలను నేలపై ఉంచాలి. పాదాలతో నేలను నొక్కుతూ తుంటిని పైకి లేపాలి. కొద్దిసేపు ఆగి, నెమ్మదిగా కిందకు దించాలి.

రోజువారీ జీవితంలో ఎలా చేర్చాలి?

మీకు వీలైన సమయంలో ఈ 7 నిమిషాల వర్కవుట్‌ను రోజూ చేయడం ముఖ్యం. ఉదయం పనికి వెళ్లే ముందు, మధ్యాహ్నం భోజన విరామంలో లేదా సాయంత్రం పని ముగిశాక చేయవచ్చు. ఎక్కువ సేపు చేయడం కంటే, క్రమం తప్పకుండా చేయడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయి. అలవాటయ్యాక, ఈ సర్క్యూట్‌ను రెండు లేదా మూడు సార్లు పునరావృతం చేయవచ్చు. మీ షెడ్యూల్, ఫిట్‌నెస్ స్థాయికి సరిపోయేలా ఒక దినచర్యను రూపొందించుకోవడమే ఇక్కడ కీలకం.

# ఉల్లి ఘాటు, చికెన్ జోరు.. మళ్లీ పెరిగిన ఇంటి భోజనం ఖర్చు



**ఆగస్టులో స్వల్పంగా పెరిగిన ఇంటి భోజనం ఖర్చు**

**గతేడాదితో పోలిస్తే 5 శాతం పెరిగిన నాన్-వెజ్ థాలీ ధర**

**ఉల్లి ధరలు 43 శాతం పెరగడమే ప్రధాన కారణమని వెల్లడి**

**టమాటా, బంగాళాదుంప ధరలు తగ్గడంతో కొంత ఊరట**

**రానున్న 2-3 నెలలు ఉల్లి ధరలు అధికంగానే ఉంటాయని అంచనా**

సామాన్యుడి వంటింటి బడ్జెట్‌పై ధరల భారం మరోసారి పెరిగింది. ఆగస్టు నెలలో గృహావసర భోజనం ఖర్చులు స్వల్పంగా పెరిగినట్లు ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ 'క్రిసిల్' తన తాజా నివేదికలో వెల్లడించింది. ముఖ్యంగా ఉల్లిపాయలు, వంట నూనెలు, బ్రాయిలర్ చికెన్ ధరలు పెరగడమే ఇందుకు ప్రధాన కారణమని పేర్కొంది. క్రిసిల్ 'రోటీ రైస్ రేట్' నివేదిక ప్రకారం, గత ఏడాదితో పోలిస్తే శాకాహార భోజనం (వెజ్ థాలీ) ధర 1 శాతం పెరిగి రూ. 29.5కి చేరింది. అదే సమయంలో, మాంసాహార భోజనం (నాన్-వెజ్ థాలీ) ధర 5 శాతం పెరిగి రూ. 57.5కు చేరింది. అయితే, జూలై నెలతో పోల్చితే నాన్-వెజ్ థాలీ ధర 1 శాతం తగ్గడం గమనార్హం. ఈ ధరల పెరుగుదలకు ప్రధానంగా ఉల్లి ధరలు ఏకంగా 43 శాతం మేర పెరగడమే ముఖ్య కారణం. మార్చి-ఏప్రిల్ నెలల్లో మహారాష్ట్రలో కురిసిన అకాల వర్షాలు, వడగళ్ల వానల ప్రభావంతో సరఫరా తగ్గి ఉల్లి ధర కిలోకు రూ. 40కి చేరింది. వీటికి తోడు వంట నూనెల ధరలు 11 శాతం, ఎల్‌పీజీ ధరలు 10 శాతం, బ్రాయిలర్ చికెన్ ధరలు 10 శాతం మేర పెరిగాయి. నాన్-వెజ్ థాలీ ప్రియం కావడంలో చికెన్ ధరల పెరుగుదల కీలక పాత్ర పోషించింది. మరోవైపు బంగాళాదుంపల ధరలు 12 శాతం, టమాటా ధరలు 28 శాతం మేర తగ్గడంతో వెజ్ థాలీ ధరలు మరింత పెరగకుండా కొంతమేర అదుపులో ఉన్నాయి. ఇక జూలై నెలతో పోలిస్తే, శ్రావణ మాసం కారణంగా చికెన్ వినియోగం తగ్గి బ్రాయిలర్ ధరలు 4 శాతం మేర క్షీణించాయి. దీంతో నాన్-వెజ్ థాలీ ధరలో స్వల్ప తగ్గుదల కనిపించింది. అయితే, రబీ పంట సరఫరా తగ్గడం, ఖరీఫ్ పంట రాక ఆలస్యం కావడం వల్ల రాబోయే రెండు మూడు నెలల పాటు ఉల్లి ధరలు అధికంగానే ఉండే అవకాశం ఉందని క్రిసిల్ మార్కెట్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ పుషన్ శర్మ అంచనా వేశారు.

# 'లింఫాటిక్ వాకింగ్'.. ఏంటీ వైరల్ వెల్‌నెస్ ట్రెండ్? ఎలాంటి ప్రయోజనాలుంటాయి?

**ఇది సాధారణ నడకకు కొన్ని మార్పులు జోడించే విధానం**

**నిటారుగా ఉండి చురుగ్గా నడవాలని నిపుణుల సూచన**

**చేతుల సహజ కదలికలు, లోతైన శ్వాసకు ప్రాధాన్యం**

**ఎక్కువసేపు కూర్చునేవారికి క్రమం తప్పని నడక ఉపయోగకరం**

**లింఫాటిక్ వాకింగ్ ప్రత్యేక 'డిటాక్స్' చికిత్స కాదన్న నిపుణులు**

వెల్‌నెస్ ట్రెండ్స్ రోజుకో కొత్త రూపం దాలుస్తున్నాయి. జిమ్‌కు వెళ్లాలి.. గంటల తరబడి వర్కౌట్స్ చేయాలి.. హెచ్ఐఐటీ, బర్పీస్ అంటూ చెమటలు పట్టించుకోవాలి అనుకునే వారికి ఇప్పుడు ఓ సింపుల్ ట్రెండ్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అదే 'లింఫాటిక్ వాకింగ్'. ఇందులో ప్రత్యేకమైన పరికరాలు అవసరం లేదు. తెల్లవారుజామునే లేచి నడవాల్సిన పనీ లేదు. సాధారణంగా నడుస్తూనే కొన్ని చిన్న మార్పులు చేస్తే సరిపోతుందని నిపుణులు చెబుతున్నారు. ఇంతకీ లింఫాటిక్ వాకింగ్ అంటే ఏంటి? నిజంగానే ఇది శరీరంలోని 'టాక్సిన్స్'ను బయటకు పంపిస్తుందా? పొట్ట ఉబ్బరం, శరీరంలో నీరు నిలవడం తగ్గుతుందా? సోషల్ మీడియాలో కనిపిస్తున్న ఈ ట్రెండ్ వెనుక నిజమెంత? తెలుసుకుందాం.



లింఫాటిక్ సిస్టమ్ అంటే ఏంటి?

మన శరీరంలో అదనంగా చేరిన ద్రవాన్ని తిరిగి రక్తప్రసరణలోకి పంపడంలో లింఫాటిక్ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుంది. రోగనిరోధక వ్యవస్థలోనూ ఇది ముఖ్యమైన భాగం. దీనికి గుండెలా ఒక ప్రత్యేకమైన కేంద్ర పంపు ఉండదు. కండరాల కదలికలు, శ్వాసతో ఏర్పడే ఒత్తిడి మార్పులు లింఫ్ ద్రవం కదలడానికి సహాయపడతాయి. అందుకే నడకలో కాళ్ల కండరాలు పనిచేయడం లింఫ్ ద్రవం కదలికకు సహాయపడొచ్చని నిపుణులు చెబుతున్నారు. లింఫాటిక్ వాకింగ్ పేరుతో కొత్త వ్యాయామం వచ్చినట్లు కనిపించినా.. వాస్తవానికి ఇది సాధారణ నడకకు కొన్ని చిన్న మార్పులు జోడించిన విధానమే.

ఎలా నడవాలి?

నడిచేటప్పుడు శరీరాన్ని నిటారుగా ఉంచాలి. వేగం మరీ ఎక్కువగా కాకుండా.. సౌకర్యంగా, కాస్త చురుగ్గా నడవాలి. చేతులను సహజంగా ఊపుతూ నడవాలి. ఫోన్ చూస్తూ తల వంచి, భుజాలు ముందుకు వంచుకుని నడవడం కాకుండా శరీర కదలికలపై దృష్టి పెట్టాలి. దీనికి లోతైన, డయాఫ్రాగ్మాటిక్ శ్వాసను జోడించవచ్చు. డయాఫ్రాగ్మాటిక్ బ్రీతింగ్ శ్వాసను మరింత సమర్థంగా తీసుకోవడంలో సహాయపడుతుంది.

## ప్రయోజనాలు నిజమేనా?

నడక వల్ల కండరాలు పనిచేస్తాయి. ఎక్కువసేపు కూర్చునే జీవనశైలికి ఇది మంచి ప్రత్యామ్నాయం. కాళ్ల కండరాల కదలిక రక్తప్రసరణకు సహాయపడుతుంది. లింఫాటిక్ వ్యవస్థలో ద్రవం కదలికకూ శారీరక కదలిక ఉపయోగపడుతుంది. ముఖ్యంగా ఎక్కువసేపు కూర్చునే వారు క్రమం తప్పకుండా నడవడం ప్రయోజనకరమే. లింఫెడీమా వంటి సమస్యల్లోనూ వ్యాయామం చికిత్సలో భాగంగా ఉపయోగపడుతుంది. అయితే సోషల్ మీడియాలో చెప్పినట్లుగా లింఫాటిక్ వాకింగ్ ఏదో ప్రత్యేకమైన 'డిటాక్స్ ట్రీట్‌మెంట్' అని భావించాల్సిన అవసరం లేదు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ లింఫ్ డ్రైనేజ్ కోసం ప్రత్యేకంగా ఈ విధానాన్ని పాటించాల్సిన అవసరం లేదని నిపుణుల అభిప్రాయం. అలాగే బరువు తగ్గడానికి ఇది ఏదైనా రహస్య మార్గం కాదు.

మరి ఎవరికి ఉపయోగం?

ఎక్కువసేపు కూర్చునే ఉద్యోగాలు చేసేవారు, ఎక్కువసేపు ప్రయాణించే వారు, తీవ్రమైన వ్యాయామాలు చేయలేని వారు క్రమం తప్పకుండా నడవడంపై దృష్టి పెట్టవచ్చు. అయితే లింఫెడీమా, లింఫ్ నోడ్స్ తొలగింపు లేదా దెబ్బతినడం, లింఫాటిక్ డ్రైనేజ్‌లో సమస్యలు ఉన్నవారు మాత్రం వైద్యుల సూచనతో వ్యాయామం చేయడం మంచిది. అన్నింటికంటే ముఖ్యంగా.. లింఫాటిక్ వాకింగ్ పేరుతో ప్రత్యేకంగా ఏదో చేయాల్సిన అవసరం లేదు. కదలకుండా కూర్చోవడం కంటే క్రమం తప్పకుండా నడవడమే అసలు విషయం. ఒక్కసారిగా అతిగా నడవడం లేదా శరీర సామర్థ్యానికి మించి వ్యాయామం చేయడం వల్ల అలసట, కండరాల నొప్పులు, తల తిరగడం వంటి సమస్యలు రావచ్చు. కాబట్టి నెమ్మదిగా మొదలుపెట్టి క్రమంగా పెంచడం మంచిది.

## ప్రధాని మోదీ పర్యటనకు ముందు కలకలం



ముంబై: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముంబై పర్యటన సందర్భంగా తీవ్ర కలకలం చెలరేగింది. ప్రధాని పాల్గొనాల్సిన కార్యక్రమంలో ఇద్దరు అగంతకులు చొరబడ్డారు. పీఎంవో అధికారులమంటూ అనుమానాస్పదంగా వ్యవహరించిన ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి తుపాకితో పాటు ఫేక్ ఐడీ కార్డులను స్వాధీనం చేసుకున్నారు. ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్ నీతా ముకేష్ అంబానీ కల్చరల్ సెంటర్ వేదికగా 'గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ 2026' సదస్సు జరగాల్సి ఉంది. ఈ సదస్సును ప్రారంభించేందుకు ప్రధాని మోదీ రావాల్సి ఉంది. అంతకంటే ముందే రోహన్ పరేఖ్ తాను ప్రధాన మంత్రి కార్యాలయ అధికారినంటూ ఆ ఈవెంట్‌కు వచ్చారు. తనిఖీల్లో భాగంగా అతని వద్ద నకిలీ పీఎంవో ఐడీ కార్డుతో పాటు తుపాకీ లభించడంతో భద్రతా బలగాలు ఒక్కసారిగా అప్రమత్తమయ్యాయి. అతనితో పాటు ఉన్న సెక్యూరిటీ గార్డును కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన తీవ్రత దృష్ట్యా ముంబై క్రైమ్ బ్రాంచ్ పోలీసులు రంగంలోకి దిగి దర్యాప్తు ముమ్మరం చేశారు. నిందితుల మొబైల్ ఫోన్లు, గుర్తింపు పత్రాలను పరిశీలిస్తున్నారు.తుపాకులతో, నకిలీ ఐడీలతో నేరుగా ప్రధాని మోదీ హాజరు కావాల్సిన కార్యక్రమానికి ఎందుకు వచ్చారనే అంశంపై లోతుగా విచారణ జరుపుతున్నారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన వార్షిక ఫిన్‌టెక్ సదస్సులలో ఒకటైన 'గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ 2026'ను ముంబైలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించనున్నారు. ప్రధాని పర్యటన వేళ జరిగిన ఈ భద్రతా లోపం స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టించింది.

## 'టెట్' లేకుండా టీచర్లను నియమించొద్దు: సుప్రీంకోర్టు



ఢిల్లీ: అర్హత లేని టీచర్లతో విద్యార్థుల భవిష్యత్తు నాశనం అవుతుందని, 'టెట్' లాంటి నిర్దేశిత అర్హతలు లేని ఉపాధ్యాయులను నియమించొద్దని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం పేర్కొంది. అర్హత లేని టీచర్ల నియామకంపై స్టే విధిస్తూ సుప్రీంకోర్టు మధ్యంతర ఆదేశాలిచ్చింది. అస్సాం టీచర్ రిక్రూట్మెంట్ కేసులో ఈ పరిణామాలు చోటుచేసుకున్నాయి. టీచర్ల రిక్రూట్మెంట్‌పై సమీక్ష చేయాలంటూ సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. సరైనటువంటి విద్యార్హతలు లేకుండా టీచర్ల నియామకం చేపట్టడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌లపై సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ చేపట్టింది.

### అర్హత లేని టీచర్ల నియామకంపై సుప్రీంకోర్టు స్టే

విద్యాహక్కు చట్టం, ఎన్‌సీటీఈ, యూజీసీ చట్టం కింద నిర్దేశించిన అర్హతలు లేని వారిని పాఠశాలు, కళాశాలల్లో బోధకులుగా నియమించవద్దని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం మధ్యంతర ఆదేశాలు జారీ చేసింది. అర్హత లేని టీచర్లతో విద్యార్థుల భవిష్యత్తు నాశనం అవుతుందని, టెట్ లాంటి నిర్దేశిత అర్హతలు లేని ఉపాధ్యాయులను నియమించొద్దని సూచించింది. పోటీతో కూడిన నియామక ప్రక్రియ లేకుండా ఉపాధ్యాయ నియామకాలు జరగకూడదని వ్యాఖ్యానించింది. టీచర్ల ఎంపికలో న్యాయమైన, పారదర్శక విధానాలు పాటించాలని ఆదేశించింది. అస్సాం విద్యా చట్టంలోని ప్రావిన్షియలైజేషన్ ప్రైవేటు పాఠశాలలను ప్రభుత్వ పాఠశాలలుగా మార్చడం.. రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ఈ సంస్థల్లోకి అర్హత లేని టీచర్లను అనుమతించొద్దని కోరుతూ పిటిషనర్లు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.ు

## 'టెట్ లేకుండా ఉద్యోగాలు ఎలా ఇస్తారు?'



తాడేపల్లి: డీఎస్సీలో జరిగిన అక్రమాలు, అవినీతిపై 3.30 లక్షల మంది నిరుద్యోగుల తరఫున జూన్ నెల నుంచే వైఎస్సార్‌సీపీ పోరాటం చేస్తోందని, ఈ నేపథ్యంలో ప్రభుత్వం చేసిన మోసాలు బయటపడటంతో సమాధానం చెప్పలేక ఇద్దరు ఐఏఎస్ అధికారులను ముందుకు నెట్టి అబద్ధాలు చెప్పిస్తున్నారని ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి ధ్వజమెత్తారు. స్పోర్ట్స్ కోటా అక్రమాలలో శాప్ పాత్ర ఉందని, అధికారుల ప్రెస్‌మీట్‌లో మీడియాను బెదిరించినట్లు ఉందన్నారు. తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన చంద్రశేఖర్ రెడ్డి. విద్యాశాఖ మంత్రి, ముఖ్యమంత్రి, డీఎస్సీ కన్వీనర్, శాప్ చైర్మన్ చేసిన తప్పులను అధికారులు కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ అక్రమాలన్నింటిపై విచారణ జరిపి తప్పులను తేల్చాల్సిన రోజు అధికారులకు వస్తుంది. స్పోర్ట్స్ డీఎస్సీ, మెగా డీఎస్సీల్లో టెట్ నిబంధనలు, సుప్రీంకోర్టు మార్గదర్శకాలు, విద్యా హక్కు చట్టాన్ని పూర్తిగా తుంగలో తొక్కారు. ఈడిగ ప్రభాకర్‌కు టెట్ అర్హత లేదని స్వయంగా అతనే ఒప్పుకున్నా, 2018లో 77 మార్కులు వచ్చాయని పీపీటీ ద్వారా అబద్ధపు ప్రచారం చేశారు. ఎస్జీటీ పోస్టుకు పేపర్ వన్-ఏ అవసరమైతే, స్పెషల్ స్కూల్స్‌కు వర్తించే పేపర్ టు-బి మార్కులను చూపించి కమిషనర్ ప్రజలను తప్పుదారి పట్టించారు. ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్ పరిశీలిస్తే ఎక్కడా ప్రభాకర్‌కు పేపర్ టు-బి రాసిన దాఖలాలు లేవు. డీఎస్సీ ప్రక్రియ ముగిసిన తర్వాత 2025లో జరిగిన టెట్ పరీక్షను ప్రభాకర్ ఎందుకు రాయాల్సి వచ్చిందో అధికారులు సమాధానం చెప్పాలి. జే ఉషా స్కూల్ అసిస్టెంట్ బయోలాజికల్ సైన్స్‌కు దరఖాస్తు చేసుకుంటే, ఆమెకు ఏకంగా స్కూల్ అసిస్టెంట్ తెలుగు పోస్టు కేటాయించారు. 2017 తర్వాత లాంగ్వేజ్‌లకు ప్రత్యేకంగా టెట్ పాస్ కావాలన్న నోటిఫికేషన్ నిబంధనలను ఉల్లంఘించి ఉషాకు పోస్టు ఇచ్చారు. రాజ్ కుమార్ అనే వ్యక్తికి అర్హత లేకపోయినా, డీఎస్సీ రాయకపోయినా స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ ఉద్యోగం కట్టబెట్టారు. తప్పులను ప్రశ్నిస్తున్న మీడియాకు, అభ్యర్థులకు వార్నింగులు ఇస్తూ అక్రమ కేసులు పెడతామని శాప్ ఎండీ బెదిరిస్తున్నారు. జూడో క్రీడలో జరిగిన ఘోరమైన అవకతవకలను రెండు అసోసియేషన్ల మధ్య గొడవగా చిత్రీకరించి తప్పించుకోవాలని చూస్తున్నారు. 2025 సెప్టెంబర్‌లోనే రిక్రూట్‌మెంట్ ముగిస్తే, 2026 జూన్‌లో వెబ్‌సైట్ ద్వారా సర్టిఫికెట్లను అక్రమంగా మార్చేశారు. పెద్దాడ అప్పలరాజుకు తన తమ్ముడి సర్టిఫికెట్‌తో ఉద్యోగం ఇచ్చిన విషయం అధికారిక వెబ్‌సైట్ ద్వారానే బట్టబయలైంది. ఆర్చరీ, కబడ్డీ అభ్యర్థుల సర్టిఫికెట్లు, విజయాల వివరాలను కూడా అధికారులు నిస్సిగ్గుగా ట్యాంపరింగ్ చేశారు. ఎమ్మెల్యే పూనా రవికుమార్ సంతకాలతో ఇచ్చిన సర్టిఫికెట్లను చెల్లుబాటు చేయడానికి నకిలీ ఆథరైజేషన్ లెటర్లను సృష్టిస్తున్నారు. జీవో నెంబర్ 4, 47 ప్రకారం సెక్రటరీ లేదా జనరల్ సెక్రటరీ మాత్రమే సంతకం చేయాలన్న రూల్ ఉంటే గౌరవ అధ్యక్షుడి సంతకాలను ఎలా ఆమోదిస్తారు. 2018 నోటిఫికేషన్ ప్రకారం స్పోర్ట్స్ పర్సన్లకు గ్రౌండ్ పెర్ఫార్మెన్స్‌కు 20 శాతం వెయిటేజీ మార్కులు ఇచ్చే నిబంధనను ఎందుకు రద్దు చేశారు. జిల్లా స్థాయిలో డీఎస్‌డీవోల ద్వారా సర్టిఫికెట్ల వెరిఫికేషన్ చేసే పద్ధతిని పూర్తిగా తొలగించి శాప్‌లో కూర్చుని అక్రమాలకు పాల్పడ్డారు. కలెక్టర్లు, డీఈవోల ఆధ్వర్యంలో జరగాల్సిన 1:1 సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను పూర్తిగా ఎత్తేసి నియామక పత్రాలు ఇచ్చారు. అభ్యర్థులు పెట్టుకున్న గ్రీవెన్స్‌లను కనీసం పట్టించుకోకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. కోర్టు ఆదేశాలు ఇచ్చినా, శాప్ లేఖలు రాసినా స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ అర్హులకు న్యాయం చేయకుండా తొక్కిపెట్టింది. కోర్టు ఆదేశాలు ఉన్న 100 జెన్యూన్ కేసులను స్వయంగా తీసుకొస్తాం, గ్రీవెన్స్ ద్వారా బాధితులకు న్యాయం చేసే దమ్ము ప్రభుత్వానికి ఉందా?' ప్రశ్నించారు.

# క్విక్ కామర్స్‌లో సొంత బ్రాండ్ల జోరు

**సేల్స్‌లో ప్రైవేట్ లేబుల్స్ వాటా రెట్టింపు**
**కస్టమర్‌ను నిలబెట్టుకునేందుకు కంపెనీల వ్యూహం**
**స్టేపుల్స్ నుంచి ప్రీమియం ఫుడ్స్, ఫ్రెష్ ప్రొడక్ట్స్ వరకు విస్తరణ**
**16 శాతానికి పెరిగిన ప్రైవేట్ లేబుల్స్ వాటా**
**35 నుంచి 45 శాతం వరకు మార్జిన్లు**
**థర్డ్ పార్టీ బ్రాండ్లతో పోలిస్తే దాదాపు రెట్టింపు**




క్విక్ కామర్స్‌లో పోటీ ఇప్పుడు వేగంగా డెలివరీ చేయడానికే పరిమితం కావడం లేదు. ఎక్కువ మార్జిన్లు, ధరలపై నియంత్రణ, సరుకుల లభ్యత, కస్టమర్‌ను తమ ప్లాట్‌ఫామ్‌లోనే కొనసాగించడం కోసం సంస్థలు సొంత బ్రాండ్లపై దృష్టి పెడుతున్నాయి. దీంతో క్విక్ కామర్స్ విక్రయాల్లో ప్రైవేటు లేబుల్స్ వాటా గణనీయంగా పెరుగుతోంది. 2025లో ప్రారంభంలో 6 శాతం ఉన్న వాటా ప్రస్తుతం 16 శాతానికి చేరినట్లు పరిశ్రమ వర్గాల అంచనా.

### స్టేపుల్స్ నుంచే శ్రీకారం

సొంత బ్రాండ్ల విస్తరణకు ముందుగా పప్పులు, బియ్యం, పిండి, నూనెలు వంటి రోజువారీ నిత్యావసరాలనే (స్టేపుల్ ఫుడ్)క్విక్ కామర్స్ కంపెనీలు ఎంచుకుంటున్నాయి. తర్వాత ప్రీమియం స్నాక్స్, కూల్‌డ్రింక్స్, డ్రైఫ్రూట్స్, వెజిటబుల్స్ విభాగాల్లోకి అడుగుపెడుతున్నాయి. టాటా గ్రూప్‌నకు చెందిన బిగ్ బాస్కెట్ ఈవిషయంలో పోటీ కంపెనీలకన్నా ముందుంది. ప్రైవేట్‌లేబుల్స్ మొత్తం ఆదాయంలో దాదాపు 35 శాతం వాటాను బిగ్‌బాస్కెట్ కలిగి ఉంది. బీబీ పాపులర్, బీబీ రాయల్, బీబీ హోమ్, ఫ్రెషో వంటి బ్రాండ్లు విభిన్న విభాగాల్లో దూసుకుపోతున్నాయి.

### ఇన్‌స్టామార్ట్ జోరు

క్విక్ కామర్స్ ప్లాట్‌ఫామ్‌లలో స్విగ్గీకి చెందిన ఇన్‌స్టామార్ట్ సొంత బ్రాండ్ల విషయంలో చాలా దూకుడుగా వ్యవహరిస్తోంది. సుప్రీమ్ హార్వెస్ట్ బ్రాండ్‌ను 2022లో ప్రారంభించింది. ప్రస్తుతం ఇన్‌స్టామార్ట్‌లో విక్రయించే స్టేపుల్స్‌లో దీని వాటా 25 శాతం. ఏడాది క్రితం ఇది 18 శాతమే. ఉరద్ దాల్ (మినపప్పు) అమ్మకాల్లో సుప్రీమ్ హార్వెస్ట్ వాటా 28 శాతం పైగానే. మైదాలో 51 శాతం, రైస్‌ఫ్లోర్‌లో 58 శాతం వాటా ఉంది. జెప్టోకు చెందిన డైలీ గుడ్ కూడా స్టేపుల్స్‌లో 14 శాతం వాటా సాధించింది. ఉరద్ దాల్, పల్లీలు, కిస్మిస్ విక్రయాలు ఈ బ్రాండ్ నుంచే వస్తున్నాయి. సోయాబీన్ నూనెల్లో 16 శాతం, సన్‌ఫ్లవర్ ఆయిల్ అమ్మకాల్లో డైలీ గుడ్ 5 శాతం వాటా సాధించింది.

### ఆచితూచి వ్యవహరిస్తున్న బ్లింకిట్

ఎటర్నల్ (జొమాటో)కు చెందిన బ్లింకిట్ ప్రైవేట్ లేబుల్ 'హోల్ ఫార్మ్' మాత్రం కొంత నియంత్రిత విధానాన్ని అనుసరిస్తోంది. వినియోగదారులు బ్రాండ్ గురించి పెద్దగా పట్టించుకోని మిల్లెట్స్, ప్రత్యేక స్టేపుల్స్ వంటి విభాగాలపై మాత్రమే దృష్టి పెట్టింది. బార్లీ, వైట్ మటర్ అమ్మకాల్లో హోల్‌ఫార్మ్ 62 శాతం వాటా సాధించింది. అయితే పప్పులు, డ్రైఫ్రూట్స్ విభాగాల్లో దీని ఉనికి పరిమితంగానే ఉంది. కస్టమర్లకు ఎక్కువ రకాల ఉత్పత్తులను యాప్ ద్వారా అందుబాటులో ఉంచడానికే బ్లింకిట్ ప్రాధాన్యం ఇస్తోంది.

### రెట్టింపు మార్జిన్లే కీలకం

సొంత బ్రాండ్లపై క్విక్ కామర్స్ సంస్థలకు ఎందుకు ఆసక్తి అంటే అధిక లాభాలే..కంపెనీలకు స్టేపుల్స్‌లో ప్రైవేట్ లేబుల్స్ ద్వారా 15 నుంచి 25 శాతం మార్జిన్లు వస్తున్నాయి. థర్డ్ పార్టీ బ్రాండ్లతో పోలిస్తే ఇది దాదాపు రెట్టింపు. అదే సమయంలో తక్కువ ధరలతో కస్టమర్లను ఆకర్షించి భారీ విక్రయాలు సాధించే వ్యూహాన్ని కూడా ఇవి అనుసరిస్తున్నాయి. సుప్రీమ్ హార్వెస్ట్ చనా దాల్ కేటగిరీ సగటు ధర కంటే దాదాపు 30 శాతం తక్కువగా ఉంటుంది. డైలీగుడ్ మస్టర్డ్ ఆయిల్ థర్డ్ పార్టీ బ్రాండ్ కన్నా 37 శాతం తక్కువ ధరకు, హోల్‌ఫార్మ్ రాగి పిండి 29 శాతం తక్కువ ధరకు కస్టమర్లకు అందుబాటులో ఉన్నాయి.

### స్నాక్స్, డ్రింక్స్‌లోనూ ఎంట్రీ

క్విక్ కామర్స్ కంపెనీల సొంత బ్రాండ్ల వ్యూహం అధిక విలువ కలిగిన ప్యాకేజ్డ్ ఫుడ్స్‌కు కూడా చేరింది. ఇన్‌స్టామార్ట్ ప్రీమియం బ్రాండ్ నాయిస్‌కు బెవరేజెస్‌లో 7 శాతం వాటా, స్నాక్స్‌లో 5.5 శాతం వాటా సాధించింది. 46కు పైగా కేటగిరీల్లో ఈ బ్రాండ్ విస్తరించింది. ప్రస్తుతం ఇన్‌స్టామార్ట్‌లో వచ్చే ప్రతి 10 కస్టమర్ బాస్కెట్లలో ఒకదానిలో నాయిస్ ఉత్పత్తులు ఉంటున్నాయని స్విగ్గీ తెలిపింది.

### ఫ్రెష్ ఫుడ్ మరింత పెద్ద లాభం

ఫ్రెష్ ఫ్రూట్స్, కూరగాయల విభాగం సొంత బ్రాండ్లకు మరింత ఆకర్షణీయంగా మారుతోంది. ఈ విభాగంలో ప్రైవేట్ లేబుల్స్ ద్వారా 45 శాతం వరకు లాభాలు వచ్చే అవకాశం ఉంది. థర్డ్ పార్టీ విక్రేతలతో పోలిస్తే ఇది నాలుగు రెట్లు అధికం. ఇన్‌స్టామార్ట్ బెంగళూరులోని ఐదు డార్క్ స్టోర్లలో నెక్టార్ ఫ్రూట్స్, వెజిటబుల్ బ్రాండ్‌ను ప్రయోగాత్మకంగా ప్రారంభించింది. ఈ పైలట్ ప్రాజెక్ట్‌తో కస్టమర్ల ఖర్చు 10 శాతం పెరిగింది. రీపర్చేజ్ రేటు 12 పాయింట్లు, ప్లాట్‌ఫామ్ రిటెన్షన్ 7 శాతం పాయింట్లు మెరుగయ్యాయి.జెప్టో కూడా ముంబై, బెంగళూరులోని ప్రీమియం ప్రాంతాల్లో హార్వెస్ట్ స్టోర్‌ను కస్టమర్లకు ఓపెన్ చేసింది.

### స్టాక్ ఉంటేనే కస్టమర్ ఉంటాడు

ప్రైవేట్ లేబుల్స్ వల్ల అధిక లాభాలే కాదు. ఇన్వెంటరీ, ధర, సరుకుల లభ్యత, ప్లాట్‌ఫామ్‌లకు నియంత్రణ లభిస్తుంది. క్విక్ కామర్స్‌లో ఒక ఉత్పత్తి అందుబాటులో లేకపోతే కస్టమర్ వెంటనే మరో యాప్ కు మారిపోయే అవకాశం ఉంటుంది. అందుకే డిమాండ్‌ను ముందుగానే అంచనా వేసి సొంత బ్రాండ్ల ద్వారా సరుకులను తగినంతగా అందుబాటులో ఉంచడం సంస్థలకు కీలకంగా మారుతోంది.

# నీతులు చెప్పే చైనాకు.. బాన్కియావో ఘోరకలి గుర్తుందా?

హిమాలయ ప్రాంతంలో ఆకస్మిక వరదలు బీభత్సం సృష్టిస్తున్న వేళ.. చైనా తీరు వివాదాస్పదంగా మారింది. ఫ్లాష్‌ఫ్లడ్స్ గురించి సమాచారం ఉన్నప్పటికీ చైనా తమను హెచ్చరించలేదని నేపాల్ ఆరోపించింది. అయితే చైనా మాత్రం ఆ ఆరోపణల్ని ఖండించింది. ఇలాంటి సమయంలో ఆరోపణలు కాదని.. ఇరు దేశాలు పరస్పర సహకారంతో పనిచేయాలని.. ప్రజల ప్రాణాలను కాపాడటమే లక్ష్యంగా ఉండాలని సూచించింది. దీంతో చైనా చెబుతున్న సహకార నీతుల నేపథ్యంలో గతంలో అదే గడ్డపై జరిగిన అతిపెద్ద డ్యామ్ విపత్తు మరోసారి చర్చకు వచ్చింది. బుధవారం నేపాల్‌లోని పలు జిల్లాలను ఆకస్మిక వరద ముంచెత్తింది. ఇళ్లు, దుకాణాలు, రహదారులు, వంతెనలు.. ఊర్లకు ఊళ్లే వరద ఉధృతికి కొట్టుకుపోయాయి. టిబెట్ సరిహద్దులోని చైనా రీజియన్‌లో మంచు ఫలకాలు కూలిపోవడం వల్ల భారీగా నీరు ఒక్కసారిగా దిగువకు వచ్చిందని ఓ అంచనాకు వచ్చారు. అదే సమయంలో సరిహద్దు ప్రాంతాల్లో చైనా చేపడుతున్న మౌలిక వసతుల నిర్మాణాలపై కూడా నేపాల్‌లోని కొందరు నిపుణులు, జర్నలిస్టులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి హిమాలయ ప్రాంతంలో హిమానీనదాలు, హిమ సరస్సులు, కొండచరియలు, భారీ వర్షాలు, నదీ ప్రవాహాలపై ఎప్పటికప్పుడు సమాచారం ఉండటం దిగువ దేశాలకు అత్యంత కీలకం. టిబెట్‌లో చోటుచేసుకునే ప్రకృతి పరిణామాలు నేపాల్‌లోని నదులపై తక్కువ సమయంలోనే ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. అందుకే ప్రమాదకర పరిస్థితి ఏర్పడిన వెంటనే దిగువ ప్రాంతాలకు హెచ్చరికలు పంపాల్సిన అవసరం ఉంది. ఇదే విషయంలో నేపాల్ ప్రధానంగా ప్రశ్నలు లేవనెత్తుతోంది.

### చైనా చరిత్రలో మాయని మచ్చ

నేపాల్ ఆరోపణల నేపథ్యంలో.. 1975లో చైనాలో జరిగిన బాన్కియావో డ్యామ్(ధీుఅనఖుశీ ఎతీుస్త్రవఎం) విపత్తు మళ్లీ గుర్తుకొస్తోంది. హెనాన్ ప్రావిన్స్‌లోని రు నదిపై నిర్మించిన బాన్కియావో డ్యామ్‌ను వరద నియంత్రణ, సాగునీరు, విద్యుత్ ఉత్పత్తి కోసం నిర్మించారు. నిర్మాణం పూర్తయిన కొద్దికాలానికే డ్యామ్, గేట్లలో పగుళ్లు కనిపించడంతో సోవియట్ ఇంజినీర్ల సాయంతో మరమ్మతులు చేపట్టారు. అయితే ఆ తర్వాత అది 'ఐరన్ డ్యామ్'గా పేరుపొందింది. కానీ 1975 ఆగస్టులో టైఫూన్ నినా కారణంగా హెనాన్‌లో ఊహించని స్థాయిలో వర్షపాతం నమోదైంది. కేవలం మూడే రోజుల్లో.. ఏడాది మొత్తంలో కురిసే వర్షపాతం రికార్డైంది.



దీంతో బాన్కియావో రిజర్వాయర్‌లోకి తీవ్ర ఉధృతిలో నీరు వచ్చి చేరింది. అయితే అప్పటికే పరిస్థితి పూర్తిగా అదుపు తప్పింది.

### ఒక రాత్రిలో 62 డ్యామ్‌లు!

1975 ఆగస్టు 8 అర్ధరాత్రి దాటిన కొద్దిసేపటికే బాన్కియావో డ్యామ్ తెగిపోయింది. భారీగా నీరు దిగువ ప్రాంతాలపైకి దూసుకొచ్చింది. బాన్కియావోకు సుమారు 32 కిలోమీటర్ల దూరంలో ఉన్న షిమాంటన్ డ్యామ్ కూడా దెబ్బతింది. అనంతరం వరుసగా అనేక చిన్న రిజర్వాయర్లు, డ్యామ్‌లు నాశనం అవుతూ వచ్చాయి. వాటిలో కొన్నింటిని వరద నీటి మళ్లింపు కోసం కావాలనే ధ్వంసం చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. అలా మొత్తం 62 దాకా డ్యామ్‌లు నాశనం అయినట్లు తర్వాత వివిధ నివేదికలతో వెలుగులోకి వచ్చింది.

### 2 లక్షల మందికిపైనే..

ఈ విపత్తులో మృతుల సంఖ్యపై ఇప్పటికీ ఓ స్పష్టత లేదు. ఆ టైంలో చైనా మీడియా తీవ్రమైన గోప్యత ప్రదర్శించింది. అయితే వరదల కారణంగా 26 వేల మంది మరణించినట్లు 2017లో ప్రిన్స్‌టన్, సింఘువా విశ్వవిద్యాలయ పరిశోధకుల అధ్యయనం పేర్కొంది. కరువు, ఆకలి, అంటువ్యాధుల కారణంగా మరో లక్ష మందికి పైగా మరణించి ఉండొచ్చని ఆ అధ్యయనం అంచనా వేసింది. అయితే మరికొన్ని అంచనాలు మాత్రం ఆ మరణాల సంఖ్య 2.3 లక్షల వరకు ఉండొచ్చని పేర్కొన్నాయి. ఈ సంఖ్యను కొందరు చైనా నిపుణులు అంచనా వేసినట్లు హ్యూమన్ రైట్స్ వాచ్ నివేదికలు ప్రస్తావించాయి. మరణాల సంఖ్యను పక్కన పెడితే.. దాదాపు కోటి మంది ఈ విపత్తు ప్రభావానికి గురైనట్లు అంచనాలు ఉన్నాయి.

### సమాచారం ఇవ్వక.. విషాదాన్ని దాచి!

బాన్కియావో విషాదంలో చైనాపై మరో తీవ్రమైన ఆరోపణ ఉంది. హెచ్చరికలు సరిగా చేరకపోవడం, అధికారుల నిర్ణయాల్లో జాప్యం, కమ్యూనికేషన్ వ్యవస్థలు దెబ్బతినడం కూడా విపత్తు తీవ్రతను పెంచినట్లు తరువాతి అధ్యయనాలు వెల్లడించాయి. అటుపై ఈ విపత్తు పూర్తి స్థాయిని ప్రపంచానికి వెల్లడించలేదని పలు నివేదికలు పేర్కొన్నాయి. దీంతో డ్యామ్‌ల వైఫల్యం, ప్రాణనష్టం, సహాయక చర్యల దుస్థితి వంటి అంశాలు విస్తృతంగా బయటకు రావడానికి చాలా సంవత్సరాలే పట్టింది. ప్రస్తుతం నేపాల్--టిబెట్ సరిహద్దులో జరుగుతున్న పరిణామాలు ఈ పాత ఘటనతో ఈ పాతగాయం మళ్లీ తెరపైకి వచ్చింది. అయితే నైతిక పాఠాలు చెప్పే చైనా.. తన పౌరుల భద్రతతో పాటు పొరుగు దేశాల ప్రజల ప్రాణాల విషయంలోనూ అదే పారదర్శకత, బాధ్యతను ప్రదర్శించాల్సిన అవసరం ఉంది. ప్రకృతి విపత్తులు సరిహద్దులు చూడవు.. అలాంటి సమయంలో సమాచారం దాచడం కంటే, ముందస్తు హెచ్చరికలు ఇవ్వడం, సహకారంతో వ్యవహరించడమే నిజమైన మానవత్వం. గత విషాదాల నుంచి పాఠాలు నేర్చుకుని.. భవిష్యత్తు ప్రమాదాలను తగ్గించడమే ప్రతి దేశం ముందున్న అసలైన బాధ్యత.

# వాతావరణ మార్పుల ప్రభావమే!

**నేపాల్ మెరుపు వరదలపై నిపుణుల అంచనా**
**కరుగుతున్న హిమనీ నదాలు**
**వర్ష, హిమపాతాల్లో మార్పులు**
**పెరుగుతున్న రాత్రి ఉష్ణోగ్రతలు**
**అన్నీ కలిపి తరచూ ప్రకృతి విపత్తులు**



జూన్, 2013... కేదార్‌నాథ్ క్లౌడ్‌బరస్ట్. ఆరువేల మంది మృతి

ఫిబ్రవరి 2021... రిషిగంగ నందాదేవీ వద్ద మంచు అవపాతం... 200 మంది మరణం. రెండు హైడ్రో పవర్ ప్రాజెక్టులు ధ్వంసం.

ఆగస్టు 2025... ఉత్తరకాశీలోని ధరాలి వద్ద ఖీర్ గంగాపై క్లౌడ్‌బరస్ట్... మెరుపు వరదలతో నలుగురి మరణం. యాభైమంది గల్లంతు.

తాజాగా... నేపాల్‌లో హిమనదం కుప్పకూలి మెరుపు వరదలు..

వందలాది మంది మృతి.. ఆస్తినష్టం!

హిమాలయ పర్వత ప్రాంతంలో సంభవించిన పై నాలుగు భారీ ప్రకృతి విపత్తులకు కారణం ఏమిటి? వాతావరణ మార్పులే అంటున్నారు హిమనీనదాల నిపుణుడైన మనీశ్ మెహతా. కేదార్‌నాథ్, రిషిగంగ, ధరాలి ప్రమాదాలపై దీర్ఘకాలం అధ్యయనం చేసిన ఈయన హిమాలయ పర్వత ప్రాంతాల్లో జరుగుతున్న మార్పులను, ప్రమాద ఘటనలను వేర్వేరుగా చూడలేమని స్పష్టం చేస్తున్నారు. భూతాపోన్నతి ఫలితంగా ఈ ప్రాంతంలోని చాలా హిమనీనదాల కుంచించుకుపోతున్నాయి అన్నది అందరికీ తెలిసిన విషయమే. అయితే దీనివల్ల ఒక ప్రమాదముంది. మంచు, నీటితో కూడిన ప్రాంతం తగ్గిపోవడం వల్ల అడుగున వదులుగా ఉండే మట్టి, రాళ్లు, శిథిలాలు అలాగే ఉండిపోతున్నాయి. ఇంకోలా చెప్పాలంటే ఈ ప్రాంతాల్లో నేల స్థిరంగా ఉండదు. ఎప్పుడైనా ఆకస్మాత్తుగా భారీ వర్షాలు పడినా, పెద్ద మొత్తంలో మంచు కరిగినా ఈ మట్టి, రాళ్లు చాలా సులువుగా వాలు ఉన్నవైపు వెళ్లిపోతాయి. అతితక్కువ కాలంలో ఎక్కువ వర్షం కురిస్తే వదులుగా ఉన్న మట్టి, రాతిప్రాంతం త్వరగా నీటితో నిండిపోయి అకస్మాత్తుగా కిందివైపుకు కదులుతాయని, ఇది కాస్తా కొండచెరియలు విరిగిపడేందుకు లేదా రాతి శిథిలాలు దొర్లేందుకు కారణమవుతాయని ఆయన వివరిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో ఎత్తైన పర్వతప్రాంతాల్లో గడ్డకట్టిన మంచు నీటి ప్రవాహాన్ని అడ్డుకుంటూ ఉంటాయని, దీనివల్ల అక్కడ తాత్కాలికంగా ఒక డ్యామ్ లాంటి నిర్మాణం ఏర్పడుతుందని చెప్పారు. ఈ తాత్కాలిక అడ్డుగోడ పగిలిపోతే అప్పటివరకూ అక్కడకు చేరిన నీరు, మంచు ఒక్కసారిగా చాలా వేగంగా దిగువ ప్రాంతాలవైపు ప్రయాణిస్తాయని తెలిపారు. కేదార్‌నాథ్‌సహా మిగిలిన చోట్ల వచ్చిన విపత్తుల్లోనూ నీటితోపాటు భారీ బండరాళ్లు కూడా దొర్లుకుంటూ వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. నీరు మాత్రమే ప్రవహిస్తే పుట్టే శక్తికంటే ఇలా రాళ్లతో కూడిన ప్రవాహపు శక్తి చాలా ఎక్కువని... మార్గమధ్యంలో ఉండే రహదారులు, వంతెనలు, భవనాలు ఏవీ తట్టుకోలేవని తెలిపారు. వాస్తవానికి హిమాలయ పర్వత ప్రాంతంలో కొండచెరియలు విరిగి పడటం కొత్తేమీ కాదని, కానీ వాతావరణ మార్పుల పుణ్యమా అని ఇప్పుడు ఇలాంటి ఘటనలతో రాగల ప్రమాదాల గురించి పునరాలోచన చేయాల్సి ఉందని ఆయన హెచ్చరించారు. హిమాలయ పర్వత ప్రాంతాల్లో ప్రకృతి వైపరీత్యాలతోపాటు రాత్రిపూట ఉష్ణోగ్రతలు కూడా ఎక్కువ కావడం గమనించదగ్గ మార్పని మెహతా చెబుతున్నారు. గతంలో పగటి, రాత్రి ఉష్ణోగ్రతల్లో తేడా ఎక్కువగా ఉండేదని, ఫలితంగా రాత్రిపూట మంచు కరిగే వేగం తగ్గేదని ఆయన వివరించారు. ప్రస్తుతం చాలా ప్రాంతాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదవుతూండటంతో హిమనీనదాలు పగలు, రాత్రి కరుగుతున్నాయని వివరించారు. భూతాపోన్నతితోపాటు హిమనీ నదాలు కుంచించుకుపోవడం, వర్ష, హిమపాతాల్లో వచ్చిన తేడాలు, ఆకస్మిక భారీ వర్షాలు, రాత్రిపూట ఉష్ణోగ్రతల్లో పెరుగుదల, వదులు మట్టితో కూడిన హిమనీ నదీ గర్భాలు, లోతైన పర్వత సానువులు వంటిని అన్నీ హిమాలయ పర్వత ప్రాంతాల్లో ప్రకృతి వైపరీత్యాలు పెరిగేందుకు కారణమవుతున్నాయని మనీశ్ మెహతా చెబుతున్నారు.

# జిప్సీ డ్రేప్ సెట్ లో శృతిహాసన్ కొత్త అందాలు..

జిప్సీ డ్రేప్ సెట్ లో శృతిహాసన్ కొత్త అందాలు.. సినిమాలతోనే కాదు ఫ్యాషన్ సెన్స్ తో కూడా ఆడియన్స్ ను ఆకట్టుకుంటూ ఎప్పటికప్పుడు వార్తల్లో నిలుస్తున్న అతి కొద్ది మంది సెలబ్రిటీస్ లో శృతిహాసన్ కూడా ఒకరు . కమల్ హాసన్ కూతురిగా భారీ పాపులారిటీ అందుకున్న ఈమె తన తండ్రి ఇన్ఫ్లుయెన్స్ తో కాకుండా సొంత టాలెంట్ తో ఎదిగింది. నిత్యం సోషల్ మీడియాలో ఆకట్టుకుంటూ ఏదో ఒక అవుట్ ఫిట్ తో ఆడియన్స్ ను అలరించే ఈమె.. తాజాగా జిప్సీ డ్రేప్ సెట్ తో ఆకట్టుకుంది. ఈ మేరకు ఇన్స్టాగ్రామ్ వేదిక పంచుకున్న ఫోటోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. శృతిహాసన్ ధరించిన ఈ లేటెస్ట్ అవుట్ ఫిట్ విషయానికి వస్తే.. లేబుల్ మోని కె అనే ఫ్యాషన్ బ్రాండ్ డిజైన్ చేసిన ఈ జిప్సీ డ్రిప్ సెట్ ను ఈమె ధరించింది. ప్రకాశవంతమైన ఊదా, గులాబీ రంగుల కలయికలో రూపొందించిన ఈ కార్సెట్.. బాడీకి అణువుగా సూట్ అయింది రంగురంగుల పూసలు, సీక్విన్ లతో ఎంబ్రాయిడరీ చేసిన ఈ కార్సెట్ ఈమె అందాన్ని రెట్టింపు చేసింది. ఇక దీనికి జతగా ముదురు ఊదా రంగులో కింది వరకు శాటిన్ క్లాత్ తో డిజైన్ చేసిన స్కర్ట్ ధరించింది. నాజుకైన నడుము భాగంతో ఆధునిక ఇండో - వెస్ట్రన్ రూపాన్ని పూర్తి చేసింది శృతిహాసన్. ఇకపోతే దీని ధర సుమారుగా రూ.24 వేల నుండి రూ.25 వేల వరకు ఉంటుంది . ఫ్యాషన్ ప్రియులకు ఇది పెద్ద ధర కాదు అనే కామెంట్లు కూడా వ్యక్తం అవుతున్నాయి. మొత్తానికి అయితే శృతిహాసన్ లేటెస్ట్ అవుట్ ఫిట్ తో ఆడియన్స్ హృదయాలను దోచుకుంది. ఇందులో ఆమె లుక్ మాత్రమే కాదు తన మేకోవర్ ను సింపుల్ జువెలరీ , చక్కటి హెయిర్ స్టైల్ తో ఫుల్ ఫీల్ చేసుకుంది. పైగా ఈ ఫోటోలకు క్యాప్షన్ గా కొన్ని ఎమోజిస్ కి కూడా పంచుకుంది. అలా. ప్రవీణ్ రాజా స్టైల్ చేసిన ఈ లుక్.. శ్రేయ అద్దిన మేకప్.. అత్రాంగి డిజైన్ చేసిన జువెలరీ ఈమె అందాన్ని రెట్టింపు చేసేసాయి. శృతిహాసన్ విషయానికి వస్తే.. గాయనిగా సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈమె.. అంతకుముందు కమలహాసన్ దర్శకత్వంలో తెరకెక్కిన హే రామ్ అనే చిత్రంలో బాల నటిగా తన కెరీర్ను ప్రారంభించింది. చిన్నప్పటినుండి సంగీతంపై శ్రద్ధ వహించిన ఈమె .. సింగర్ గా కూడా మంచి పేరు సొంతం చేసుకుంది. 2008లో సోహం షా దర్శకత్వంలో తెరకెక్కిన లక్ సినిమాలో ఇమ్రాన్ ఖాన్ సరసన నటిగా తొలిసారి ఇండస్ట్రీకి పరిచయమయ్యింది. ఈ సినిమా ఘోర పరాజయాన్ని చవిచూసింది. సినిమా డిజాస్టర్ అయినా.. తన నటనతో విమర్శకుల ప్రశంసలు సొంతం చేసుకుంది. తెలుగులో అనగనగా ఓ ధీరుడు సినిమాతో ఇండస్ట్రీకి పరిచయమైన ఈమె.. గబ్బర్ సింగ్తో ఊహించని పాపులారిటీ సొంతం చేసుకుంది . సలార్ సినిమాతో పాన్ ఇండియా హీరోయిన్గా పేరు దక్కించుకున్న ఈమె.. ప్రస్తుతం ఆకాశంలో ఒక తార చిత్రంతోపాటు ట్రైన్, చెన్నై స్టోరీ వంటి చిత్రాలలో కీలకపాత్రలు పోషిస్తోంది





# ఈసారి హారర్ కథతో వస్తున్న అబ్బవరం దర్శకుడు







ఈసారి హారర్ కథతో వస్తున్న అబ్బవరం దర్శకుడు ఒక గ్రామం, అక్కడి నమ్మకాలు, వాటి చుట్టూ మొదలయ్యే భయం. ఈ సెటప్తో కొత్త ఫోక్లోర్ హారర్ సినిమా మొదలైంది. ప్రస్తుతం ప్రొడక్షన్ నంబర్ 3గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి సంబంధించిన పోస్టర్ను కూడా విడుదల చేశారు. మంటల్లో కనిపిస్తున్న మేక, చీకటి అడవి నేపథ్యం చూస్తే కథలో గ్రామీణ ఆచారాలు, భయానికి సంబంధించిన అంశాలు ఉండేలా కనిపిస్తోంది. కమిటీ కుర్రోళ్లు సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న ఈశ్వర్ రాచి రాజు ఇందులో హీరోగా నటిస్తున్నాడు. నందిత, లిఖిత హీరోయిన్లుగా కనిపించనున్నారు. పూజిత పొన్నాడ, సింధు కాసారం కీలక పాత్రలు చేస్తున్నారు. సురేష్ గురు, రాయల్ శ్రీ, మట్టా శివకుమార్ కామెడీ పాత్రల్లో నటిస్తున్నారు. హారర్ కథలో కూడా సరదా సన్నివేశాలకు స్పేస్ ఉండేలా టీమ్ కాస్టింగ్ను సిద్ధం చేసింది. ఈ సినిమాకు శ్రీధర్ గాదే దర్శకత్వం వహిస్తున్నారు. కిరణ్ అబ్బవరం ఎస్ ఆర్ కళ్యాణ మండపంతో దర్శకుడిగా గుర్తింపు తెచ్చుకున్న ఆయన ఈసారి పూర్తిగా వేరే జానర్ ఎంచుకున్నారు. ఆ సినిమాలో ప్రేమ, ఫ్యామిలీ ఎమోషన్స్ ఎక్కువగా ఉంటే, ఇప్పుడు గ్రామీణ ఫోక్లోర్ ప్రపంచంలోకి వెళ్తున్నారు. కథ, కథనం కూడా ఈ జానర్కు తగ్గట్టుగా కొత్తగా ఉండేలా ప్లాన్ చేసినట్టు చిత్ర బృందం చెబుతోంది. సినిమా పూజా కార్యక్రమం కూడా పూర్తయింది. నిర్మాత కొదండ రామిరెడ్డి ఈ కార్యక్రమానికి వచ్చి స్క్రిప్ట్ను చిత్ర బృందానికి అందించారు. చుట్టాలబ్బాయి దర్శకుడు వీరభద్ర కెమెరా స్విచ్ ఆన్ చేశారు. చిత్ర యూనిట్ సమక్షంలో ముహూర్తపు సన్నివేశాన్ని పూర్తి చేశారు. శ్రీ ఐశ్వర్య లక్ష్మీ మూవీస్ బ్యానర్పై వెంకట్ తలారి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. టైటిల్ను ఇంకా ప్రకటించలేదు. షూటింగ్ షెడ్యూల్, టెక్నికల్ టీమ్, మిగతా నటీనటుల వివరాలను తర్వాత వెల్లడించనున్నారు. ప్రస్తుతం బయటకు వచ్చిన పోస్టర్తో మాత్రం విలేజ్ హారర్ టోన్ను ముందే పరిచయం చేశారు. చూస్తుంటే పవర్ఫుల్ కాన్సెప్ట్ తో ఉండనున్నట్లు తెలుస్తోంది. ఇలాంటి కంటెంట్ క్లిక్కయితే బాక్సాఫీస్ వద్ద మంచి రిజల్ట్ ను అందుకుంటాయి. ఇక ఈ దర్శకుడు ఎలాంటి ట్విస్టులు ఇస్తాడో చూడాలి.

# యాక్షన్లో ఇరుక్కున్న కార్తికి..
# మళ్లీ లవర్ బాయ్ రూట్!



యాక్షన్లో ఇరుక్కున్న కార్తికి.. మళ్లీ లవర్ బాయ్ రూట్! కార్తి పేరు వినగానే ఇప్పుడు యాక్షన్ సినిమాలే ఎక్కువగా గుర్తుకొస్తున్నాయి. ఖాకీ, ఖైదీ, సర్దార్ తర్వాత ఇప్పుడు సర్దార్ 2తో కూడా అదే జోన్లో వస్తున్నాడు. అయితే ఆయన తర్వాతి తెలుగు సినిమా మాత్రం పూర్తిగా మరో రూట్లో వెళ్లబోతోంది. ఆవారాలో తెలుగు ప్రేక్షకులు చూసిన కార్తిని మళ్లీ గుర్తు చేస్తామని నిర్మాత నాగవంశీ ఇటీవల సర్దార్ 2 ఈవెంట్ లో చెప్పాడు. తెలుగులో కార్తికి మంచి గుర్తింపు తెచ్చిన సినిమాల్లో ఆవారాకు ప్రత్యేకమైన స్థానం ఉంది. తమన్నాతో కలిసి చేసిన ఆ రోడ్ లవ్ స్టోరీ, యువన్ శంకర్ రాజా పాటలు, కార్తి లుక్ అప్పట్లో యూత్కు బాగా చేరాయి. తమిళంలో పైయ్యాగా వచ్చిన ఈ సినిమా తెలుగులోనూ మంచి ఆదరణ పొందింది. కార్తిని యాక్షన్ హీరోగా కాకుండా చాలా క్యాజువల్గా, ప్రేమలో పడిన యువకుడిగా చూసిన సినిమా అది. ఆ తర్వాత కార్తి కెరీర్లో జోనర్లు మారుతూ వచ్చాయి. ఖాకీలో పోలీస్ ఆఫీసర్గా, ఖైదీలో జైలు నుంచి బయటకు వచ్చిన వ్యక్తిగా, సర్దార్లో స్పైగా కనిపించాడు. ఈ సినిమాలు తెలుగులో కూడా మంచి గుర్తింపు తెచ్చాయి. మధ్యలో వేరే కథలు చేసినా, ఇటీవలి కాలంలో కార్తి పేరు చెప్పగానే యాక్షన్, సీరియస్ పాత్రలే ముందుగా గుర్తొచ్చే పరిస్థితి వచ్చింది. అందుకే నాగవంశీ ఆవారా పేరును ప్రత్యేకంగా తీసుకురావడం ఇక్కడ ఇంట్రెస్టింగ్. అప్పట్లో తెలుగు ప్రేక్షకులు ఇష్టపడిన స్టైలిష్ కార్తిని మళ్లీ చూపిస్తామని ఆయన చెప్పారు. అయితే అప్పటి కార్తిని అలాగే కాపీ చేయడం ఇప్పుడు సాధ్యం కాదు. కార్తి వయసు, కెరీర్, ఇమేజ్ అన్నీ మారాయి. కాబట్టి ఇప్పుడు ఆయనకు సరిపోయే లవర్ బాయ్ పాత్రను కొత్తగా డిజైన్ చేయాల్సి ఉంటుంది. ఈ సినిమాను మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్ దర్శకుడు కళ్యాణ్ శంకర్ తెరకెక్కించబోతున్నాడు. కార్తిని లవర్ బాయ్గా చూపించడంతో పాటు చిన్న సూపర్ హీరో ఎలిమెంట్ కూడా ఉంటుందని నాగవంశీ చెప్పాడు. అంటే ఇది రెగ్యులర్ ప్రేమకథగా ఉండబోదు. యూత్ కామెడీతో పేరు తెచ్చుకున్న కళ్యాణ్ శంకర్ ఇప్పుడు కార్తి కోసం రొమాన్స్, కామెడీ, ఫాంటసీని ఒకే కథలో కలపబోతున్నాడు. ఆవారా వచ్చినప్పుడు కార్తి కెరీర్ మొదటి దశలో ఉన్నాడు. ఇప్పుడు ఆయనకు యాక్షన్ హీరోగా, నటుడిగా వేరే గుర్తింపు ఉంది. ఈ మధ్య ఎక్కువగా సీరియస్ పాత్రల్లో చూసిన కార్తిని మళ్లీ సరదాగా, స్టైలిష్గా చూపించే అవకాశం ఈ సినిమాతో దొరుకుతోంది. పైగా చిన్న సూపర్ హీరో టచ్ కూడా ఉంటుందని ముందే చెప్పేశారు కాబట్టి, కళ్యాణ్ శంకర్ కార్తి కోసం ఎలాంటి క్యారెక్టర్ ను డిజైన్ చేస్తాడో చూడాలి.

# నయన్ సెలక్షన్ లో నయా ఫార్ములా..

## అదే బిగ్ ఛాలెంజ్!



నయన్ సెలక్షన్ లో నయా ఫార్ములా.. అదే బిగ్ ఛాలెంజ్! లేడీ సూపర్ స్టార్ నయనతార అంటే ఒకప్పుడు గ్లామర్, స్టార్ హీరోల సినిమాలు, కమర్షియల్ ఎంటర్టైనర్లు గుర్తొచ్చేవి. కానీ ఇప్పుడు ఆమె సినిమా సెలక్షన్ లో ఛేంజ్ కనిపిస్తోంది. కథలో తన పాత్రకు ఎంత ఇంపార్టెన్స్ ఉంది? ఆ క్యారెక్టర్ కు ప్రేక్షకులతో ఎలాంటి కనెక్షన్ ఉంటుంది? అనే విషయాలపై నయన్ ఎక్కువగా ఫోకస్ చేస్తున్నట్టు కనిపిస్తోంది. ఇదే సమయంలో ఆమెకున్న భారీ స్టార్ ఇమేజ్ మాత్రం కొత్త ఛాలెంజ్ గా మారుతోంది. నయనతార కెరీర్ ను గమనిస్తే.. హీరోయిన్ గా మొదలై లేడీ సూపర్ స్టార్ గా ఎదిగిన తీరు చాలా స్పెషల్. స్టార్ హీరోల సినిమాల్లో నటిస్తూనే.. లేడీ ఓరియంటెడ్ చిత్రాలతో కూడా తన మార్కెట్ ను క్రియేట్ చేసుకుంది. ఒక స్టేజ్ లో హీరో లేకపోయినా నయనతార పేరు మీద సినిమాకు ఓపెనింగ్స్ వచ్చే రేంజ్ కు చేరుకుంది. దీంతో ఆమెను దృష్టిలో పెట్టుకుని కథలు తయారయ్యే పరిస్థితి కూడా వచ్చింది. అయితే ఇప్పుడు ఆ ఇమేజ్ నే మెయింటైన్ చేయడం ఆమెకు పెద్ద సవాల్గా మారుతోంది. నయనతార నుంచి ఆడియన్స్ కేవలం మంచి యాక్టింగ్ ను మాత్రమే ఆశించడం లేదు. ఆమె స్థాయికి తగ్గ రోల్, స్ట్రాంగ్ స్టోరీ, స్పెషల్ కాన్సెప్ట్ ను కోరుకుంటున్నారు. అంటే.. సాధారణ హీరోయిన్ పాత్రలో కనిపిస్తే సరిపోని పరిస్థితి. అదే సమయంలో ప్రతి సినిమాను లేడీ ఓరియెంటెడ్ గా మార్చడం కూడా పాజిబుల్ కాదు. ఇక్కడే నయన్ కొత్త సెలక్షన్ ఫార్ములా ఇంట్రెస్టింగ్ గా మారుతోంది. ఒకవైపు కమర్షియల్ సినిమాల్లో భాగమవుతూనే.. మరోవైపు తన రోల్ కు స్పెషాలిటీ ఉన్న ప్రాజెక్టులను సెలెక్ట్ చేసుకుంటోంది. పెద్ద హీరోతో సినిమా అయినా, హీరోయిన్ చుట్టూ తిరిగే కథ అయినా.. తన పాత్రకు గుర్తుండిపోయే స్పేస్ ఉండేలా చూసుకుంటున్నట్టు కనిపిస్తోంది. మరో ఛేంజ్ కూడా ఉంది. గతంలో నయన్ ను స్క్రీన్ పై చూడటమే ప్రేక్షకులకు పెద్ద అట్రాక్షన్. ఇప్పుడు మాత్రం ఆమె రోల్ ఎలా ఉంటుంది? ఆ రోల్ ఏం చేస్తుంది? కథను ఎంతవరకు ముందుకు తీసుకెళ్తుంది? అనే ప్రశ్నలు కూడా కీలకంగా మారాయి. అంటే స్టార్ నయనతార కంటే.. నటిగా నయనతారను చూపించే ప్రయత్నాలు పెరుగుతున్నాయి. అయితే ఇక్కడే అసలు బిగ్ ఛాలెంజ్ ఉంది. ఆమె స్టార్ డమ్ ఎంత పెరిగితే.. రోల్స్ పై అంచనాలు కూడా అంతే పెరుగుతాయి. కొత్తగా కనిపించాలని ప్రయత్నిస్తే కొందరు ప్రేక్షకులు కనెక్ట్ కావాలి. కమర్షియల్ గా వెళ్లాలంటే మరికొందరి అంచనాలను అందుకోవాలి. ఆ రెండింటి మధ్య బ్యాలెన్స్ చేయడం అంత ఈజీ కాదు. ప్రస్తుతం నయనతార ముందున్న అసలు పరీక్ష ఇదే. స్టార్ ఇమేజ్ తగ్గించకుండా.. నటిగా కొత్తదనాన్ని చూపించాలి. తనకు ఇప్పటికే ఉన్న మార్కెట్ కాపాడుకుంటూనే.. కొత్త జెనరేషన్ కు కూడా కనెక్ట్ అయ్యే రోల్స్ ఎంచుకోవాలి. ఆమె సెలక్షన్ లో కనిపిస్తున్న ఆ కొత్త ఫార్ములా ఎంతవరకు వర్కౌట్ అవుతుందనేది రాబోయే సినిమాలతోనే తేలనుంది.



# కాకా..దాదా..రాకా
# టైటిల్స్ తోనే దడ పుట్టిస్తున్నారుగా!

కాకా..దాదా..రాకా టైటిల్స్ తోనే దడ పుట్టిస్తున్నారుగా! సినిమా విజయానికి కథ, కథనాలతో పాటుగా ప్రేక్షకులను ఆకట్టుకునే టైటిల్ కూడా అంతే ముఖ్యం. మేకర్స్ క్యాచీగా ఉండే టైటిళ్ల కోసం ప్రత్యేకంగా అన్వేషిస్తుంటారు. ఈ క్రమంలోనే ప్రస్తుతం చిత్రసీమలో రెండు అక్షరాల టైటిళ్ల హవా నడుస్తోంది.



తాజాగా ముగ్గురు కథానాయకుల సినిమాలకు -కాకా-, -దాదా-, -రాకా- అనే వినూత్నమైన టైటిళ్లు ఖరారు కావడం.. అవన్నీ ఒకే రకమైన ప్రాసతో ఉండటం సినీ ప్రియుల దృష్టిని విశేషంగా ఆకర్షిస్తోంది. యాదృచ్ఛికంగా కుదిరిన మూడు టైటిళ్లు ప్రకటించినప్పటి నుంచే నెట్టింట సందడి చేస్తున్నాయి. రెండు అక్షరాల ప్రాసతో కూడిన పేర్లు పలకడానికి సులువుగా, వినడానికి అత్యంత పవర్ఫుల్గా ఉన్నాయి. షార్ట్ అండ్ స్వీట్గా ఉన్న టైటిల్స్ అనౌన్స్మెంట్తోనే చిత్రాలపై అంచనాలను ఒక్కసారిగా పెంచేశాయి. సాధారణంగా ఇలాంటి రైమింగ్ టైటిల్స్ ఒకే సమయంలో రావడం చాలా అరుదుగా జరుగుతుంటుంది. ఈ చిత్రాల్లోని మాస్ ఎలిమెంట్స్, కథా నేపథ్యాలు కూడా ఆ టైటిళ్లకు తగ్గట్లే అత్యంత ఆసక్తికరంగా ఉండబోతున్నట్లు తెలుస్తోంది. -కాకా-, -దాదా-, -రాకా- అనే పదాలు సాధారణంగా స్థానిక (మాస్) భాషలో పవర్ఫుల్ క్యారెక్టర్లను.. నాయకత్వ లక్షణాలు ఉన్న వ్యక్తులను సూచించడానికి ఉపయోగిస్తారు. దీంతో ఈ చిత్రాల్లో హీరోల పాత్రలు ఎంతో రగ్గడ్గా, యాక్షన్ ఓరియెంటెడ్గా ఉంటాయనే సంకేతాలను టైటిల్స్ ద్వారానే దర్శకులు హింట్0 ఇచ్చేశారు. నేటి తరం ప్రేక్షకులు సుదీర్ఘమైన పేర్ల కంటే కూడా గుర్తుంచుకోవడానికి వీలుగా ఉండే క్యాచీ టైటిళ్లకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. సోషల్ మీడియా యుగంలో హ్యాష్ట్యాగ్లు క్రియేట్ చేయడానికి, ప్రచార చిత్రాలకు ఈ తరహా చిన్న టైటిళ్లు బాగా ఉపయోగపడతాయి. ఈ వ్యూహంతోనే నిర్మాతలు, దర్శకులు మునుపటి కంటే భిన్నంగా రెండు అక్షరాల పేర్ల వైపు మొగ్గు చూపుతున్నారు. -కాకా- తో చిరంజీవి....-దాదా-తో బాలయ్య...-రాకా-తో బన్నీ ఇప్పటికే పట్టాలెక్కేసిన సంగతి తెలిసిందే. మూడు సినిమా సినిమా షూటింగ్ లు శర వేగంగా జరుగుతున్నాయి. ఈ వరుసలో ముందుగా బన్నీ-అట్లీ అండ్ కో.. తమ సైన్స్ ఫిక్షన్ కథకు -రాకా-గా ప్రకటించారు. ఆ తర్వాత కొన్ని నెలలకు చిరంజీవి అండ్ కో -కాకా- గా ఫిక్స్ అయ్యారు. తాజాగా నటసింహ బాలయ్య-గోపీచంద్ మలినేని అండ్ కో -దాదా-గా ఫిక్స్ అయ్యారు.మరి బాక్సాఫీస్ వద్ద ఈ -కాకా-, -దాదా-, -రాకా-ల హవా ఎలా ఉంటుందనే ఆసక్తి అందరిలోనూ నెలకొంది. అభిమాన కథానాయకులు పవర్బఫుల్ టైటిళ్లతో ఎలాంటి మ్యాజిక్ చేస్తారో చూడాలని అభిమానులు ఎంతో ఆసక్తిగతా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే ఈ మూడు సినిమాల నుంచి విడుదలైన టైటిల్ పోస్టర్లు, గ్లింప్స్లు సామాజిక మాధ్యమాల్లో ట్రెండింగ్లో నిలిచాయి.



# స్టార్ల నోటి దురద ఫలితం
# - కోట్లాది రూపాయల మూల్యం!

స్టార్ల నోటి దురద ఫలితం- కోట్లాది రూపాయల మూల్యం! సోషల్ మీడియా యుగంలో సెలబ్రిటీల ఒక చిన్న వ్యాఖ్యతో లేదా వీడియాలో నెగెటివ్ పోస్ట్ తో ప్రఖ్యాత సంస్థల వ్యాపారాలను, వాటి బ్రాండ్ ఇమేజ్ను తీవ్రంగా దెబ్బతీస్తోంది. ఫలితంగా సంస్థలు సైతం ఏమాత్రం వెనక్కి తగ్గకుండా సదరు స్టార్లపై కోట్లాది రూపాయల నష్టపరిహారం కోరుతూ రివర్స్లో డిఫమేషన్ కేసులు ఫైల్ చేస్తున్నాయి. తాజాగా బాలీవుడ్ నటి నోరా ఫతేహిపై ఒక ప్రైవేట్ ఏవియేషన్ కంపెనీ కేసు నమోదు చేయగా.. గతంలోనూ పలువురు ప్రఖ్యాత సెలబ్రిటీలు బ్రాండ్లు.. వ్యాపార సంస్థల చేతిలో చట్టపరమైన చిక్కుల్లో పడ్డారు. నోరా ఫతేహి - ప్రయివేట్ ఏవియేషన్ కంపెనీ దావా: బాలీవుడ్ నటి, డాన్సర్ నోరా ఫతేహి ఇటీవల ముంబై-జైపూర్ ప్రయాణంలో తాను ప్రయాణించిన చార్టర్డ్ విమానాన్ని ఉద్దేశించి సోషల్ మీడియాలో విమర్శలు చేశారు. ఆ విమానాన్ని -టాయ్ కార్-, -లేగో ప్లేన్- (టాయ్ విమానం) అంటూ అభివర్ణిస్తూ ఇన్స్టాగ్రామ్లో వీడియోలు పోస్ట్ చేశారు. కోట్లాది మంది ఫాలోవర్లు ఉన్న నోరా వ్యాఖ్యల వల్ల తమ కంపెనీ బుకింగ్స్ 15-20 శాతం పడిపోయాయని.. వ్యాపార ప్రతిష్ట తీవ్రంగా దెబ్బతిందని ఆరోపిస్తూ సదరు ఏవియేషన్ కంపెనీ గాంధీనగర్ కోర్టులో 3 కోట్ల సివిల్ డిఫమేషన్ దావా వేసింది. వీడియోలు వెంటనే డిలీట్ చేసి.. బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసింది.

అంతర్జాతీయ పాప్ ఐకాన్, రియాలిటీ స్టార్ కిమ్ కర్దాషియాన్ ఫ్యాషన్ బ్రాండ్ -మిస్గైడెడ్- తన అవుట్ఫిట్ డిజైన్లను కాపీ కొట్టి అమ్మేస్తోందని.. తన పేరును అక్రమంగా వాడుకుంటోందని సోషల్ మీడియాలో చేసిన వ్యాఖ్యలు, ఆపై కోర్టు వ్యాజ్యం తీవ్ర చర్చనీయాంశమైంది. కిమ్ వ్యాఖ్యలు తమ బ్రాండ్ వ్యాపారాన్ని దెబ్బతీశాయని సదరు బ్రాండ్ వాదించినా అంతిమంగా కోర్టు కిమ్కు అనుకూలంగా తీర్పు ఇచ్చి... సదరు ఫ్యాషన్ బ్రాండ్కు 2.7 మిలియన్ల డాలర్ల నష్టపరిహారం విధించింది. హాలీవుడ్ ర్యాపర్ కాన్యే వెస్ట్ ప్రసిద్ధ బ్రాండ్ అడిడాస్.. ఇతర బ్రాండ్లను ఉద్దేశించి.. సంస్థల నిర్వహణపై బహిరంగంగా వివాదాస్పద , అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఫలితంగా అడిడాస్ కంపెనీ ఆయనతో ఉన్న బిలియన్ డాలర్ల స్నీకర్ డీల్ను రద్దు చేసుకోవడమే కాకుండా.. బ్రాండ్ ఇమేజ్కు చేకూర్చిన నష్టానికి భారీ స్థాయిలో చట్టపరమైన నష్టపరిహార ప్రక్రియను ప్రారంభించింది.

సెలబ్రిటీ ఎండోర్స్మెంట్లు - కాంపిటీషన్ కమిషన్ అండ్ బ్రాండ్ కేసులు: భారతదేశంలోనూ పలువురు ప్రముఖ స్టార్లు (అమితాబ్ బచ్చన్, షారుఖ్ ఖాన్, ఎంఎస్ ధోని వంటి వారు) తాము ప్రచారం చేసిన ప్రాజెక్టులు లేదా బ్రాండ్లు ( రియల్ ఎస్టేట్, లెర్నింగ్ యాప్స్) విఫలమైనప్పుడు లేదా తప్పుడు వ్యాఖ్యలు చేసినప్పుడు రివర్స్ విమర్శలు- బ్రాండ్ ప్రతిష్ట దెబ్బతిన్నందుకు నష్టపరిహారం- చట్టపరమైన వివాదాల్లో చిక్కుకున్నారు. బ్రాండ్ ఒప్పందాలను ఉల్లంఘించి ఇతర పోటీ సంస్థలను పొగడటం లేదా అసత్య ప్రచారాలు చేయడం వల్ల బ్రాండ్లు స్టార్లకు చట్టపరమైన నోటీసులు జారీ చేసిన సంఘటనలు ఉన్నాయి. సామాజిక మాధ్యమాల్లో మిలియన్ల కొద్దీ ఫాలోవర్లు ఉన్న స్టార్స్ చేసే వ్యాఖ్యలు కేవలం వ్యక్తిగత అభిప్రాయాలుగా మిగిలిపోకుండా.. కంపెనీల కోట్లాది రూపాయల వ్యాపారాన్ని ప్రభావితం చేస్తున్నాయి. అందుకే ఇప్పుడు గ్లోబల్ బ్రాండ్లు - ఏవియేషన్ కంపెనీలు సెలబ్రిటీల -నోటిదురద-ను చట్టపరంగా ఎదుర్కొంటూ భారీ డిఫమేషన్ కేసులతో బుద్ధి చెబుతున్నాయి. ముక్కు పిండి కోట్లాది రూపాయల నష్టపరిహారాన్ని గుంజుకుంటున్నాయి.

Printed, Polished, Owned by BESTHA SHIVA RAMUDU & Printed UTTEJITA PRINTERS H.NO -801, BUDHAWAR PETA, KURNOOL, ANDHRA PRADESH - 518001.
APTEL2023/88704 & Published at D.No.4-458, PAIGEAR, NANDAVARAM, V&P. KURNOOLD.T. (A.P)-518343,CELL:9494741301.